రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9696571571


# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 203, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 సోమవారం - 14 - అక్టోబర్ - 2024 , వెల రూ.2/-

# అలయ్ బలయ్ సందడి

- అలయ్ బలయ్ రాజ్యాంగ పీఠికలోని సౌభ్రాతృత్వానికి ప్రతీక
- " అలయ్ బలయ్ అంటే ఐక్యత
- " అన్ని వర్గాల వారిని ఐక్యం చేసే గొప్ప కార్యక్రమమే ఈ అలయ్ బలయ్




వివరాలు 2లో..

హైదరాబాద్: నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 'అలయ్ బలయ్' కార్యక్రమం జరుగుతోంది. బండారు దత్తత్రేయ కూతురు విజయలక్ష్మి ఆధ్వర్యంలో 'అలయ్ బలయ్' కొనసాగుతోంది. దసరా పండుగ సందర్భంగా 'అలయ్ బలయ్' కార్యక్రమాన్ని హర్యానా గవర్నర్ దత్తాత్రేయ ప్రారంభించారు.

# ఏపీ, తెలంగాణ సీఎంలకు బండారు దత్తాత్రేయ ఏం చెప్పారంటే

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పరస్పరం సహకరించుకుంటూ అభివృద్ధిలో కలిసి ముందుకు సాగాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకు సూచించారు. అలయ్ బలయ్ అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి అధ్యక్షతన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో దసరా సమ్మేళనం 2024 ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఢంకామోగించగా.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు లాంఛనంగా ప్రారంభించారు.



వివరాలు 2లో..

# రతన్ టాటా మరణంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందన ఇదే



2

- 'భారత్ గర్వించదగిన కొడుకు' అని టాటాను కొనియాడిన ఇజ్రాయెల్ ప్రధాని
- భారత్-ఇజ్రాయెల్ మధ్య స్నేహ బంధానికి ఛాంపియన్ రతన్ టాటా అంటూ మననం చేసుకున్న బెంజమన్ నెతన్యాహు
- తన సంతాపాన్ని టాటా కుటుంబానికి తెలియజేయాలని మోదీకి విజ్ఞప్తి

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇచ్చారు



2

- నిబంధనలకు విరుద్ధంగా విప్ పదవిని కట్టబెట్టారని ఆగ్రహం
- పీఏసీ చైర్మన్ విషయంలో కూడా ప్రభుత్వం ఇలాగే వ్యవహరించిందని వ్యాఖ్య
- మహేందర్ రెడ్డిపై అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉందన్న హరీశ్ రావు

హైదరాబాద్ : తమ పార్టీకి చెందిన మహేందర్ రెడ్డికి శాసనమండలి చీఫ్ విప్ పదవిని ఎలా ఇచ్చారు? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్నారని,



## బండారు దత్తాత్రేయ 'అలయ్ బలయ్'లో

# పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమంలో అలయ్ బలయ్ కీలకంగా పని చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా

**నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్**
**రాజకీయాలకు సంబంధం లేకుండా నిర్వహిస్తున్నారని సీఎం ప్రశంస**
**ఉద్యమంలో అలయ్ బలయ్ కీలకంగా పని చేసిందని వ్యాఖ్య**




మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు వేదిక అలయ్ బలయ్ అన్నారు. అలయ్ బలయ్ కార్యక్రమానికి, రాజకీయాలకు సంబంధం లేదన్నారు. మిగతా 2లో..

## ఆ విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ చీకటి ఒప్పందం




వికారాబాద్: కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చాలా దుర్మార్గమైనదని కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక ఎన్నికలను తప్పించుకునే ధోరణిలో ప్రభుత్వం ఉందంటూ దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేశారు.. అది ఏమైంది?. మళ్లీ గణన ఎందుకు.. ఆ రిపోర్ట్ వాళ్లు బయట పెట్టలేదు. ఈ ప్రభుత్వం బయట పెట్టలేదు. ఈ రెండు పార్టీల మధ్య జరిగిన చీకటి ఒప్పందం ఏంటి.."అంటూ బండి సంజయ్ నిలదీశారు."కుల గణన సర్వే ఫేక్. స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామని గ్రహించి తప్పించుకునే ధోరణిలో ప్రభుత్వం ఉంది. రూ.150 కోట్ల రూపాయలతో కుల గణన సర్వే అంటూ ప్రభుత్వం డైవర్షన్ చేస్తోంది. మిగతా 2లో..

## దేవరగట్టు బన్నీ ఉత్సవం .. కర్రల సమరంలో 100 మందికి గాయాలు



2

- కర్నూలు జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన సమరం
- 20 మందికి తీవ్ర గాయాలు
- గాయపడిన వారిని ఆదోని, బళ్లారి ఆసుపత్రులకు తరలింపు

అమరావతి : దేవరగట్టు బన్నీ ఉత్సవంలో భాగంగా జరిగిన కర్రల సమరంలో 100 మందికి పైగా గాయపడ్డారు.

## ఏపీలో 2027లోనే ఎన్నికలు, ఢిల్లీ సంకేతాలు - కలిసొచ్చేదెవరికి..!!



2లో

- శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో జమిలి బిల్లు తేవాలని కేంద్రం నిర్ణయం
- 2027 జూన్ నుంచి ఎప్పుడైనా జమిలి జరిగే అవకాశం ఉండవచ్చు.
- కేంద్రం జమిలి దిశగా వేగంగా అడుగులు

# ఎరుపెక్కిన ఇంద్రకీలాద్రి..

## దుర్గమ్మ దర్శనానికి పోటెత్తిన భవానీలు

## సితార కూడలి వైపు నుంచి భారీగా భవానీలు

విజయవాడ: ఇంద్రకీలాద్రిపై దసరా రద్దీ కొనసాగుతోంది. శనివారం నుంచి మొదలైన భవానీ



వివరాలు 2లో..

దీక్షదారుల తాకిడి మరింత పెరిగింది. పచ్చని చెట్లతో రమణీయంగా ఉండే ఇంద్రకీలాద్రి భవానీ దీక్షదారులతో ఎరుపురంగు పులుపుముకుంది.

# పాదయాత్రలో ఇచ్చిన ఆ కీలక హామీని నెరవేర్చిన నారా లోకేష్

- వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని విజ్ఞప్తులు వచ్చాయన్న లోకేశ్
- బోయ, వాల్మీకి సామాజిక వర్గీయులు తనను కోరారని వెల్లడి
- ఈ నెల 17న అన్ని జిల్లాల్లో వాల్మీకి జయంతి వేడుకలు
- ఆ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయన్న లోకేశ్



2లో

అమరావతి : ఈ నెల 17వ తేదీన మహర్షి వాల్మీకి జయంతి. ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించబోతోంది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.

## భారత సైన్యానికి కొత్త జంతువుల సేవలు



- లద్దాక్ సెక్టార్ లో భద్రతా బలగాల సామాగ్రి చేరవేతకు బాక్ట్రియన్ ఒంటెల సేవలు
- లేహ్‌లోని డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై ఆల్టిట్యూడ్ రీసెర్చ్ (డీఐహెచ్ఏఆర్)లో బాక్ట్రియన్ ఒంటెలకు శిక్షణ

# దసరా రోజు ఆ ఇద్దరి మరణానికి రేవంత్ రెడ్డిదే బాధ్యత





హైదరాబాద్ : బావి నీరు తాగడంతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపగా.. పదుల సంఖ్యలో అస్వస్థతకు గురయ్యారు. కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి చెందిన సంఘటన తీవ్ర రాజకీయ వివాదానికి దారి తీసింది. ఈ సంఘటనపై బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తుండగా.. బీఆర్ఎస్ పార్టీ కూడా రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిద్దరి మరణానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే కారణమని స్పష్టం చేసింది. వెంటనే మృతుల కుటుంబాలను ఆదుకోవాలని.. నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా తాము చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం సక్రమంగా అమలు చేయకపోవడంతోనే ప్రజలు కలుషిత నీరు తాగి మృతి చెందుతున్నారని పేర్కొన్నారు. వెంటనే మిషన్ భగీరథ కార్యక్రమంలో ఇంటింటికి రక్షిత తాగునీరు అందించాలని కోరారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం సంజీవరావుపేట గ్రామంలో బావి నీరు తాగి ఇద్దరు మృతి చెందగా.. 30 మంది అస్వస్థతకు గురయిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. రేవంత్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారు. ఈ ఇద్దరి మరణాలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని స్పష్టం చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 'తెలంగాణ అంతటా తాగునీరు సరఫరా చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మిషన్ భగీరథ ప్రాజెక్టు పూర్తి చేసింది. కృష్ణా, గోదావరి నదీ జలాలను శుద్ధి చేసి రాష్ట్రమంతటా తాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్టును కూడా సరిగ్గా నిర్వహించలేకపోతోంది రేవంత్ సర్కార్' అని కేటీఆర్ విమర్శలు చేశారు. 'సంజీవరావుపేటలో కలుషిత నీటి సరఫరాతో జరిగిన మరణాలు ముమ్మటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే!' అని స్పష్టం చేశారు.

### న్యాయం చేయాలి

'మరణించిన కుటుంబాలను ఆదుకోవాలి. చికిత్స పొందుతున్నవారికి తగిన సాయం అందించాలి. తెలంగాణలో మరెక్కడా ఇటువంటి దురదృష్టకరమైన సంఘటనలు జరగకుండా చూసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా' అని కేటీఆర్ ట్విటర్‌లో పోస్టు చేశారు. మిషన్ భగీరథతో నీళ్లు రాకపోవడంతో గ్రామస్తులు బావి నీళ్లు తాగారని తెలుస్తోంది. బావిలో నీళ్లు కలుషితమవడంతో ఈ దారుణానికి దారి తీసిందని పోలీసులు భావిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇచ్చారు

మొదటి పేజి తరువాయి

ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్నారని, నిబంధనలకు విరుద్ధంగా ఆయనకు విప్ పదవిని కట్టబెట్టడమేమిటని నిలదీశారు. రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని చెప్పేందుకు ఇదే ఉదాహరణ అన్నారు. పీఏసీ చైర్మన్ విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వ్యవహరించిందని మండిపడ్డారు. మహేందర్ రెడ్డిపై ఇప్పటికే అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. మండలి చీఫ్ విప్‌గా ఆయనను నియమిస్తూ చైర్మన్ ఇచ్చిన బులెటిన్ తమ అనర్హత పిటిషన్‌కు మరింత బలం చేకూర్చిందన్నారు. అనర్హత పిటిషన్‌లో దీనిని సాక్ష్యంగా చేరుస్తామని వెల్లడించారు. ఆగస్ట్ 15న, సెప్టెంబర్ 17న ఎమ్మెల్సీ హోదాలోనే మహేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారన్నారు. మార్చి 15 నుంచి ప్రభుత్వ విప్ అని బులెటిన్ ఇచ్చారని వెల్లడించారు. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తాము లేఖ రాస్తామని, రాష్ట్ర గవర్నర్‌తో పాటు డీవోపీటీకి కూడా లేఖ రాస్తామన్నారు. గవర్నర్‌ను అధికార పార్టీ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు.

# రతన్ టాటా మరణంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందన ఇదే

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ, : భారత పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మరణంపై ప్రపంచ దేశాల అధినేతలు సంతాపాలు తెలియజేస్తున్నారు. తాజాగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమన్ నెతన్యాహు స్పందించారు. భారత్-ఇజ్రాయెల్ మధ్య స్నేహ బంధానికి ఛాంపియన్‌గా రతన్ టాటాను ఆయన కొనియాడారు. ఈమేరకు ఎక్స్ వేదికగా శనివారం రాత్రి తన సంతాప సందేశాన్ని పంచుకున్నారు. 'భారత్ గర్వించదగిన కొడుకు' అని కొనియాడారు. భారత్-ఇజ్రాయెల్ సంబంధాలను పెంపొందించడంలో రతన్ టాటా ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. "ఇజ్రాయెల్‌లోని చాలామంది ప్రజలతో పాటు నేను కూడా రతన్ టాటా మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నాను. రతన్ టాటా భారతదేశం గర్వించదగిన కొడుకు. మన రెండు దేశాల మధ్య స్నేహబంధానికి ఛాంపియన్ అయిన రతన్ టాటాను కోల్పోవడం విచారకరం. దయచేసి రతన్ కుటుంబానికి నా సానుభూతిని తెలియజేయండి" అని ఎక్స్ వేదికగా ప్రధాని మోదీని బెంజమన్ నెతన్యాహు కోరారు. కాగా రతన్ టాటా మరణం పట్ల ఇజ్రాయెల్ ప్రధానితో పాటు అనేక మంది ప్రపంచ నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. టాటా గ్రూప్, టాటా సన్స్ మాజీ ఛైర్మన్ అయిన రతన్ టాటా అక్టోబర్ 9న కన్నుమూశారు. 86 సంవత్సరాల వయస్సులో చనిపోయారు. మహారాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు పూర్తయ్యాయి. వ్యాపార, రాజకీయ, సినీ, క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

# భారత సైన్యానికి కొత్త జంతువుల సేవలు

మొదటి పేజి తరువాయి


న్యూఢిల్లీ, : భారత సైన్యం సరిహద్దులో భద్రత, ఇతర అవసరాలకు కొత్తగా జంతువుల సేవలను ఉపయోగించుకుంటోంది. లద్దాఖ్‌లో వివిధ సవాళ్లను ఎదుర్కొంటున్న భారత సైన్యం సరిహద్దులో పహారా కాసేందుకు, సామాగ్రి తరలింపునకు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలో లేహ్‌లోని డిఫెన్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హై ఆల్టిట్యూడ్ రీసెర్చ్ (డీఐహెచ్ఏఆర్) రెండు మాపురాల (బాక్ట్రియన్) ఒంటెలకు బందోబస్తుకు ఉపయోగపడేలా, బరువులు మోసేందుకు సహకరించేలా ఇస్తున్న శిక్షణ సత్ఫలితాలు ఇస్తున్నాయని అధికారులు తెలిపారు. పర్వతాల్లోని మారుమూల ప్రాంతాలకు చేరుకునేందుకు ఇప్పటికీ జన్స్‌కర్ వంటి గుర్రాలపై ఆధారపడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆర్మీ లాజిస్టిక్స్ అవసరాలకు ముఖ్యంగా మారుమూల ప్రాంతాలకు చేరుకునేందుకు ఈ ఒంటెలు ఉపయోగపడతాయని డీఐహెచ్ఏఆర్ తెలిపింది. లద్ధాక్ సెక్టార్ లో సామాగ్రి చేరవేతకు 1999 కార్గిల్ యుద్ధం నుండి జన్స్కర్లను విస్తృతంగా ఉపయోగించారు. ఇదే అవసరాల కోసం చైనా సరిహద్దున తూర్పు లద్దాఖ్ లో బాక్ట్రియన్ ఒంటెలతో నిర్వహించిన ప్రాథమిక పరీక్షలు విజయవంతం అయ్యాయి. పెట్రోలింగ్, బరువులు మోయడం వంటి పనుల కోసం బాక్ట్రియన్ ఒంటెలపై ట్రయల్స్ చేపట్టగా, సత్ఫలితాలు వచ్చాయని డీఐహెచ్ఏఆర్ వెల్లడించింది. సాధారణ పనులతో పోలిస్తే సైనిక అవసరాలకు సంబంధించి శిక్షణ భిన్నంగా ఉంటుందని, యుద్ధ సమయంలో కూడా బెదరకుండా , సిబ్బంది ఆదేశాలకు అనుగుణంగా అవి పని చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. జడల బర్రెలను ఉపయోగించడంపైనా ట్రయల్స్ జరుగుతున్నాయని తెలిపారు. దృఢంగా ఉండే బాక్ట్రియన్ ఒంటెలు ఎత్తైన ప్రాంతాల్లో జీవించగలవు. అలానే దాదాపు రెండు వారాల పాటు ఆహారం తీసుకోకుండా కూడా ఉండగలవు. 150 కిలోలకుపైగా బరువును సులభంగా మోయగలవు. అలానే జడల బర్రెలు కూడా ఎత్తైన ప్రదేశాల్లో వంద కిలోలకు పైగా బరువులను మోసేందుకు అనువుగా ఉంటాయి. అతిశీతల ఉష్ణోగ్రతలను ఇవి తట్టుకోగలవు. అందుకే సైన్యం వీటి సేవల వినియోగానికి చర్యలు చేపట్టింది.

# ఎరుపెక్కిన ఇంద్రకీలాద్రి..

మొదటి పేజి తరువాయి

శనివారం నుంచి మొదలైన భవానీ దీక్షదారుల తాకిడి మరింత పెరిగింది. పచ్చని చెట్లతో రమణీయంగా ఉండే ఇంద్రకీలాద్రి భవానీ దీక్షదారులతో ఎరుపురంగు పులుపుముకుంది. ఆర్టీసీ బస్సులు, రైళ్లు, సొంత వాహనాలతో పాటు కాలినడకన వేలాదిగా భవానీ భక్తులు కనకదుర్గమ్మ ఆలయం వైపు కదలివస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి ఎంతో భక్తిశ్రద్ధలతో రేయింబవళ్లు ప్రయాణించి మరీ వస్తోన్న వారితో దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం పరిసరాలు సందడిగా మారాయి. విజయవాడ నగరంలోని ప్రధాన రహదారుల్లో ఎక్కడ చూసినా భవానీమాలదారులే కనిపిస్తున్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి కాళేశ్వరరావుమార్కెట్ పైవంతెన మీదుగా కెనాల్ బ్రిడ్జి మార్గంలో భవానీల సంఖ్య అధికంగా ఉండడంతో వాహనాల రాకపోకలను నియంత్రించారు. వీఎంసీ సమీపంలోని హోల్డింగ్ ఏరియాలోకి భవానీభక్తులను క్రమపద్ధతిలో పంపిస్తున్నారు. అక్కడి నుంచి రద్దీని పరిగణనలోకి తీసుకుని వినాయకుగుడిని ఆనుకుని ఉన్న మార్గంలోకి వెళ్లేలా చూస్తున్నారు. పున్నమిఘాట్, కుమ్మరిపాలెం, సితార కూడలి వైపు నుంచి భారీగా భవానీలు తరలివస్తుండడంతో వారిని కూడా ఓ క్రమపద్ధతిలోనే ఘాట్‌రోడ్డు క్యూలైన్‌లోకి పంపిస్తున్నారు. సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పోలీసులు నిశిత పరిశీలన, పర్యవేక్షణ చేస్తూ ఎక్కువ సేపు దీక్షాదారులు రోడ్లపై పడిగాపులు పడకుండా త్వరగా క్యూలైన్లోకి చేరేలా అప్పటికప్పుడు వ్యూహాలు రూపొందించి అమలు చేస్తున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు కూడా భవానీమాల వేసుకున్న వారిలో ఉండడంతో వారి కోసం ప్రత్యేకంగా మజ్జిగ, పాలతోపాటు బిస్కెట్లను కూడా క్యూలైన్లలోనే అందిస్తున్నారు. తాగునీరు అందుబాటులో ఉంచారు. బయట ఎండ తీవ్రత.. క్యూలైన్లలో ఉక్కపోతగా ఉండడంతో భక్తులు సొమ్మసిల్లి పోకుండా తాగు నీరు సరఫరా చేస్తున్నారు. క్యూలైన్లకు అతి సమీపంలోనే వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేశారు. మూలానక్షత్రం రోజు మాదిరిగానే నిన్నటి నుంచి అన్ని రకాల దర్శనాలను రద్దు చేసి ఐదు వరుసలను ఉచితంగానే కొనసాగిస్తున్నారు. నిన్న దసరా ఉత్సవాల చివరి రోజున అలంకరించిన అపరాజితదేవి రాజరాజేశ్వరిదేవి రూపంలోనే దుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తున్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ శ్రీరాం సత్యనారాయణ, దుర్గగుడి ఈవో రామరావు దగ్గరుండి భక్తులు త్వరగా దర్శనాలు చేసుకునేలా చూస్తున్నారు. అల్పాహారంతోపాటు అన్నప్రసాదాన్ని కూడా భవానీలకు అందిస్తున్నారు.

# దేవరగట్టు బన్నీ ఉత్సవం .. కర్రల సమరంలో 100 మందికి గాయాలు



మొదటి పేజి తరువాయి

**అమరావతి :** దేవరగట్టు బన్నీ ఉత్సవంలో భాగంగా జరిగిన కర్రల సమరంలో 100 మందికి పైగా గాయపడ్డారు. కర్నూలు జిల్లా హొళగుంద మండలం దేవరగట్టులో ఆదివారం వేకువజామున జరిగిన బన్నీ ఉత్సవాన్ని తిలకించేందుకు సమీప ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ఏటా దసరా సందర్భంగా దేవరగట్టులో బన్నీ ఉత్సవాన్ని సంప్రదాయకంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మాళ మల్లేశ్వరస్వామి ఉత్సవమూర్తులను దక్కించుకునేందుకు పలు గ్రామాల ప్రజలు కర్రలతో తలపడతారు. ఈ ఏడాది కూడా సంప్రదాయ ప్రకారం బన్నీ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవంలో భాగంగా జరిగిన కర్రల సమరంలో వంద మందికిపైగా గాయపడ్డారు. వారిలో 20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ఆదోని, బళ్లారి ఆసుపత్రులకు తరలించారు. దేవరగట్టులో సుమారు 800 అడుగుల ఎత్తైన కొండపై వెలసిన మాళ మల్లేశ్వరస్వామి దసరా బన్నీ ఉత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. స్వామి దేవతా మూర్తులను కాపాడుకోవడానికి నెరణికి, నెరణికితండా, కొత్తపేట గ్రామాల భక్తులు ఒక వైపు, అరికెర, అరికెర తండా, సుళువాయి, ఎల్లార్తి, కురుకుంద, బిలేహాల్, విరుపాపురం తదితర గ్రామాల భక్తులు మరో వైపున కర్రలతో తలబడతారు. ఈ క్రమంలో గాయాలు అవుతున్నా లెక్క చేయకుండా బన్నీ ఉత్సవంలో పాల్గొంటారు. గాయపడిన వారిని స్థానిక వైద్య శిబిరంలో చేర్పించి చికిత్స అందిస్తారు. పరిస్థితి విషమంగా ఉంటే పట్టణంలోని ఆసుపత్రికి తరలిస్తుంటారు. కొద్దిపాటి గాయాలైన వారు పసుపు రాసుకుని వెళ్లిపోతుంటారు.

# ఆ విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ చీకటి ఒప్పందం

మొదటి పేజి తరువాయి

స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామని గ్రహించి తప్పించుకునే ధోరణిలో ప్రభుత్వం ఉంది. రూ.150 కోట్ల రూపాయలతో కుల గణన సర్వే అంటూ ప్రభుత్వం డైవర్షన్ చేస్తోంది. ఆనాటి సమగ్ర కుటుంబ సర్వే ఎందుకు బయటపెట్టడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఏంటి..?" అని బండి సంజయ్ ప్రశ్నలు గుప్పించారు.

# అలయ్ బలయ్ సందడి

మొదటి పేజి తరువాయి




దసరా పండుగ సందర్భంగా 'అలయ్ బలయ్' కార్యక్రమాన్ని హర్యానా గవర్నర్ దత్తాత్రేయ ప్రారంభించారు. ఇది 19వ సారి జరుగుతున్న 'అలయ్ బలయ్' కార్యక్రమం. ముఖ్య అతిథిగా హాజరు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, పలు రాష్ట్రాల గవర్నర్లు, తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఈ ఏడాది సినీ ప్రముఖులను కూడా నిర్వాహకులు ఆహ్వానించారు. తెలంగాణ సంప్రదాయ వంటలతో భోజన ఏర్పాట్లు చేశారు. శాసన మండలి ప్రతిపక్ష నేతగా, సిరికొండ మధుసూదనాచారి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ మంత్రులు హరీష్ రావు , తలసాని శ్రీనివాస్ యాదవ్ , మహ్మద్ హాలీ , పలువురు ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీ లు హాజరయ్యారు. రాజకీయాలకు అతీతంగా గౌరవించబడే బండారు దత్తాత్రేయ 19 ఏళ్లుగా 'అలయ్ బలయ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. " అంతరించిపోతున్న తెలంగాణ కళలు భావితరాలకు అందిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో పొలిటికల్ జేఏసీ ఏర్పాటుకు అలయ్ బలయ్ స్ఫూర్తి. జెండాలకు అజెండలను పక్కన పెట్టి తెలంగాణ కోసం ఒక్కటయ్యేలా చేసింది. ఆఎస్ఎస్ టూ ఆర్ఈసీ, కాంగ్రెస్ టూ కమ్యూనిస్టుల వరకు ఒక్కటై తెలంగాణ కోసం గళం వినిపించారు. దసరా అంటే జమ్మి చెట్టు, పాలపిట్ట గుర్తుకు వస్తాయి. 'అలయ్ బలయ్' అంటే బండారు దత్తాత్రేయ గుర్తు వస్తారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల వారసత్వాన్ని దత్తాత్రేయ కూతురు విజయలక్ష్మి కొనసాగిస్తున్నారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని అన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరై.. మాట్లాడారు." స్నేహశీలి బండారు దత్తాత్రేయ. భావితరాలకు ఈ కార్యక్రమాన్ని అందించాలి. పండగలకి సామాజిక సంస్కృతి అంతే ఉంది. కలిసి మెలిసి ఉండాలన్న సంకల్పం ఈ అలయ్ బలయ్. కుటుంబ, ప్రాంత, దేశ సమైక్యత సాధించుకోవాలి. పాశ్చాత్య సంస్కృతి వదిలి పెట్టి మన అనుకునే ఐక్యత పద్ధతి పాటించాలి' అని అన్నారు. మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు మాట్లాడారు." అలయ్ బలయ్ రాజ్యాంగ పీఠికలోని సౌభ్రాతృత్వానికి ప్రతీక . పలు రాష్ట్రాల గవర్నర్ల రాకతో దేశమంతా దిగివచ్చినట్లు ఉంది. అలయ్ బలయ్‌ను హైదరాబాద్‌తో జిల్లాలకు, ఆంధ్రప్రదేశ్ కు కూడా విస్తరించాలి" అని అన్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడారు." రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసిమెలిసి ఉండాలి. అభివృద్ధిలో తెలుగురాష్ట్రాలు దేశంలో నెంబర్ వన్‌గా నిలవాలి" అని అన్నారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడారు. " అలయ్ బలయ్ అంటే ఐక్యత. మన సాంప్రదాయలను ప్రతిబింబించే కార్యక్రమం. తెలంగాణ గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో సుందరమైనవి. అందరూ కలిసుండాలనేది మన సంస్కృతి. అన్ని మతాల వారు కలిసి విజయదశమి జరుపుకుంటున్నారు. విజయదశమి పర్వదినం చెడుపై మంచి సాధించిన విజయం. ఆ విజయం ఐక్యతతో సాధ్యం" అని అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. " అన్ని వర్గాల వారిని ఐక్యం చేసే అలయ్ బలయ్ గొప్ప కార్యక్రమం. రాజకీయంగా ఎన్ని ఉన్నా ఇలాంటి ప్రోగ్రాంలలో కలవడం గొప్ప విషయం. ఎన్నికలప్పుడు రాజకీయాలు, తర్వాత పేద ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టాలి. కానీ ప్రస్తుతం తెలంగాణలో అది లోపించింది. గత కొన్నేళ్లుగా రాజకీయ పార్టీల మధ్య మాటలతో మాట్లడలేని విధంగా విమర్శించుకుంటున్నారు. వాళ్లలో మార్పు రావాలని దసరా సందర్భంగా దేవుళ్లను కోరుకుంటున్నా. మాట్లాడే భాష అంగీకారం కాదు. మార్పు రావాలి. రానున్న రోజుల్లో ప్రజలు అసహించుకునేలా మాట్లాడం రాజకీయ నాయకులకు తగదు" అని అన్నారు.

# బండారు దత్తాత్రేయ 'అలయ్ బలయ్'లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



అలయ్ బలయ్ కార్యక్రమానికి, రాజకీయాలకు సంబంధం లేదన్నారు. తెలంగాణ సంస్కృతిని నలుదిశలా వ్యాపింపచేయడమే అలయ్ బలయ్ ముఖ్య ఉద్దేశమన్నారు. తెలంగాణ సంస్కృతిని కాపాడేలా బండారు దత్తాత్రేయ కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ సాధనకు అలయ్ బలయ్ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. మన రాష్ట్రానికి దసరా అతిపెద్ద పండుగ అని ముఖ్యమంత్రి అన్నారు. దసరా అంటేనే పాలపిట్ట, జమ్మిచెట్టు గుర్తుకు వస్తుందన్నారు. అలాగే అలయ్ బలయ్ అంటే బండారు దత్తాత్రేయ గుర్తుకు వస్తారని ప్రశంసించారు. బండారు దత్తాత్రేయ నుంచి వారసత్వంగా విజయలక్ష్మి కూడా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, మున్ముందు కూడా ఆమె దీనిని దిగ్విజయంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో గవర్నర్ దత్తాత్రేయ ఆధ్వర్యంలో అలయ్ బలయ్ నిర్వహించారు. అలయ్ బలయ్‌కు బండారు విజయలక్ష్మి చైర్మన్‌గా ఉన్నారు. ఆమె అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డిని దత్తాత్రేయ సన్మానించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, బీజేపీ నేత లక్ష్మణ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, మేఘాలయ గవర్నర్లు పాల్గొన్నారు.

# ఏపీలో 2027లోనే ఎన్నికలు, ఢిల్లీ సంకేతాలు - కలిసొచ్చేదెవరికి..!!

మొదటి పేజి తరువాయి



**అమరావతి :** ఏపీలో ముందస్తుగానే ఎన్నికలు జరగనున్నాయా. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఈ సంకేతాల పై పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ జరిగింది. ఆ తరువాత చంద్రబాబు సైతం జమిలికి సానుకూలంగా వ్యాఖ్యలు చేసారు. వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో జమిలి బిల్లు తేవాలని కేంద్రం నిర్ణయించింది. దీంతో, 2027 సెకాండాఫ్ లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. అదే జరిగితే ఏపీలో కలిసొచ్చేదెవరికి. చంద్రబాబు .. జగన్ ప్లాన్ ఏంటి.

జమిలి బిల్లు వేళ

తాజాగా ఢిల్లీ పర్యటన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు జమిలి ఎన్నికలకు మద్దతు ప్రకటించారు. కేంద్రం జమిలి దిశగా వేగంగా అడుగులు వేస్తుంది. ఎన్నికలకు ముందే దీనికి సంబంధించి కేంద్రం పక్కా ప్లాన్ తో వ్యవహరించింది. మాజీ రాష్ట్రపతి కోవింద్ తో కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ నివేదిక కూడా ఇచ్చింది. కొద్ది రోజుల క్రితం కేంద్రం ఆ రిపోర్టును ఆమోదించింది. శీతాకాల పార్లమెంట్ సమావేశా ల్లో జమిలికి సంబంధించిన బిల్లులను ఆమోదించేలా కార్యారణ సిద్దం అవుతోంది. ఇదే సమయం లో ఎన్డీఏ భాగస్వామ్య పక్ష నేత సీఎం చంద్రబాబు సైతం జమిలికి మద్దతు ప్రకటించారు.

2027లోనే ఎన్నికలు

పార్లమెంట్ తో పాటుగా ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగటం ఖాయంగా కనిపిస్తోంది. షెడ్యూల్ ప్రకారం 2029 మార్చి తరువాత ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే, ఢిల్లీ ముఖ్య నేతల్లో జరుగుతున్న చర్చ మేరకు 2027 జూన్ నుంచి ఎప్పుడైనా జమిలి జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ఏపీలోనూ ముందస్తు ఎన్నికలు ఖాయమనే అభిప్రాయం ఉంది. దీంతో..ఈ నిర్ణయానికి మద్దతు ప్రకటిస్తూనే.. ఆ దిశగానే పాలనా పరంగా. రాజకీయంగా చంద్రబాబు నిర్ణయాలు అమలు చేసేలా సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. కేంద్రం తీసుకొచ్చే బిల్లుల ద్వారా సాంకేతిక సమస్యలను సైతం అధిగమించి జమిలి నిర్వహణకు మోదీ ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. దీంతో, ఏపీలోనూ 2027 లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉందనే చర్చ బలంగా వినిపిస్తోంది.

ఎవరి లెక్కలు వారివే

కలిసొచ్చేదెవరికి అదే జరిగితే ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్ల మాత్రమే పూర్తవుతుంది. దీంతో.. తమ హామీల అమలు..రాజధాని...పోలవరం చంద్రబాబుకు ప్రధాన అంశాలుగా మారనున్నాయి. ఇదే మూడు పార్టీల కూటమిగా ఎన్నికలకు వెళ్లాలని చంద్రబాబు కోరుకుంటున్నారు. అటు మాజీ సీఎం జగన్ తిరిగి తమకు అధికారం దక్కటం ఖాయమనే ఇప్పటికే చెబుతున్నారు. పార్టీ ప్రక్షాళన నిర్ణయాలు తీసుకుంటూనే..కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. దీంతో.. జమిలి 2027 ద్వితీయార్ధంలో జరిగితే ఎవరికి కలిసి వస్తుందనే లెక్కలు మొదలయ్యాయి. వచ్చే జనవరి నుంచి ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారే అవకాశం కనిపిస్తోంది.

# పాదయాత్రలో ఇచ్చిన ఆ కీలక హామీని నెరవేర్చిన నారా లోకేష్


మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కూడా వాల్మీకి జయంతి ఉత్సవాలను అధికార యంత్రాంగం నిర్వహించాల్సి ఉంటుంది. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ సదస్సులు, సమావేశాలు, ఇష్టాగోష్టిలను ఏర్పాటు చేస్తారు. అనంతపురంలో రాష్ట్ర స్థాయి సదస్సులు, ఉత్సవాలను నిర్వహిస్తుంది ప్రభుత్వం. రాష్ట్రంలో గల అన్ని జిల్లాలతో పోల్చుకుంటే వాల్మీకి సామాజిక వర్గం అధికంగా ఉన్న జిల్లా ఇదే. అందుకే అనంతపురంలో వాల్మీకి జయంతి ఉత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. కాగా.. చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఐటీ, మావన వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. దీన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆయన చేపట్టిన యువగళం పాదయాత్రను గుర్తు చేసుకున్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా అనంతపురానికి చేరుకున్నప్పుడు బోయ, వాల్మీకి సామాజిక వర్గం నాయకులు తనను కలిశారని, వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దీన్ని అమలు చేస్తామంటూ అప్పట్లో తాను వారికి హామీ ఇచ్చానని నారా లోకేష్ చెప్పారు. యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన మరో హామీని చంద్రబాబు ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. వాళ్ల విజ్ఞప్తిని గౌరవిస్తూ వాల్మీకి జయంతిని ఈ నెల 17వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. అదే రోజు అనంతపురంలో రాష్ట్రస్థాయి వాల్మీకి జయంతిని నిర్వహిస్తామని, తెలుగుదేశం పార్టీ బీసీలకు పుట్టినిల్లని, వారి ఆత్మ గౌరవాన్ని పెంచే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పారు.

# ఏపీ, తెలంగాణ సీఎంలకు బండారు దత్తాత్రేయ ఏం చెప్పారంటే

మొదటి పేజి తరువాయి



ఈ కార్యక్రమాన్ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఢంకామోగించగా.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల సీఎంలు కలిసిమెలిసి రాష్ట్రాల అభివృద్ధి కోసం పనిచేయాలని అన్నారు. రాజకీయాలకతీతంగా పరస్పరం సహకరించుకుని, ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు. దేశంలోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అగ్రస్థానంలో నిలపాలని సీఎంలకు సూచించారు. రాజకీయాలతో సంబంధం లేకుండా 2005లో అలయ్ బలయ్ ప్రారంభించామని తెలిపిన బండారు దత్తాత్రేయ.. ప్రేమ, ఆత్మీయత, ఐక్యత చాటిచెప్పాలన్నదే దీని లక్ష్యమని తెలిపారు. ఈసారి కులవృత్తులకు ప్రాధాన్యతనిస్తూ అలయ్ బలయ్‌లో ప్రదర్శించామని తెలిపారు. అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. 'అలయ్ బలయ్' సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్నేహశీలి అయిన బండారు దత్తాత్రేయ ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఓ చక్కని సంప్రదాయాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇప్పుడు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆ సంస్కృతిని కొనసాగించటం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు రాజకీయాలకు అతీతంగా, సమైక్యతా భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఒకప్పుడు ఐక్యత లేక పరాయి పాలనలో సమస్యలు అనుభవించామని వెంకయ్యనాయుడు గుర్తు చేశారు. ఇప్పుడు పాశ్చాత్య అనుకరణ కారణంగా కుటుంబానికి, సమాజానికి దూరమౌతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో మన భారతీయ సంస్కృతిలో భాగమైన ఇలాంటి కార్యక్రమాల ద్వారా అందరూ ఏకం కావాలన్నారు. ఐక్యంగా ఉండటం అంటే అంతా ఒకే మాట మీద నిలబడటమే కాదు, పక్కవారి ఆలోచనలను, భావాలను గౌరవించటం కూడా అని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. అలయ్ బలయ్ సందర్భంగా రాజకీయాలకు అతీతంగా అందరినీ ఒకే వేదిక మీద చూడటం ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. రాజకీయ విభేదాలు సిద్ధాంతాలకే పరిమితం కావాలన్నారు. నేతలు వ్యక్తిగత దూషణలకు దిగితే, అది కార్యకర్తల వరకూ పాకుతుందని, ఇది సమాజ శ్రేయస్సుకు మంచిది కాదని వెంకయ్యనాయుడు హితవు పలికారు. కాగా, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంప్రదాయ నృత్యాలు, కోలాటం, గిరిజన నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, పులి వేషాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టగా.. హైదరాబాదీ సంప్రదాయ మర్ఫా వాయిద్య సంగీతం విశేషంగా ఆకట్టుకుంది. ఈ అలయ్ బలయ్ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్టదేవ్ వర్మ, సీఎం రేవంత్? రెడ్డి, ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మీత్ సింగ్, రాజస్థాన్ గవర్నర్ హరిబాబు పగాడే, మేఘాలయ గవర్నర్ సీహెచ్ విజయ శంకర్, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సినీనటుడు కోట శ్రీనివాసరావు, తెలంగాణ వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ బీబీపాటి నేత, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ సురల్, సీపీఐ నేత, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, మాజీ మంత్రి జానారెడ్డి, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీహెచ్, ప్రముఖ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, తదితరులు హాజరయ్యారు.

## వరద ముప్పులో కష్టపడిన మున్సిపల్ కార్మికులకు
## టి ఆర్ ఆర్ గుమస్తాలకు కార్మికులకు బట్టలు దుప్పట్లు పంపిణీ



ఖమ్మం(**నేటి శుభోదయ**): 13 స్థానిక కార్పొరేటర్ గోవిందమ్మ రామారావు వారి కుమారులు డాక్టర్ లక్ష్మణ్, తోట రమేష్ ఆధ్వర్యంలో వరద ముప్పుల్లో గురి అయిన 48వ డివిజన్లో ఇంట్లో ఉన్న బురదను చెత్తను తొలగించడంలో మున్సిపాలిటీ కార్మికుల పాత్ర చాలా ఉందని అందుకుగాను సుమారు 100 మందికి



మున్సిపాలిటీ కార్మికులకు మరియు టి ఆర్‌లిఆర్ హెూల్ సేల్ కూరగాయల వ్యాపారంలో పనిచేస్తున్న కార్మికులకు 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మరామారరావు దసరా పండుగ సందర్భంగా బట్టలు దుప్పట్లు ,పంపిణీ చేసినారు ఈ సందర్భంగా తోట గోవిందమ్మ రామారావు మాట్లాడుతూ 48వ డివిజన్ మొత్తం ప్రతి ఇంట్లో బురద చెత్త తొలగించిన మున్సిపాలిటీ కార్మికులు శ్రమ చాలా అభినందనీయమని వారు చేసిన శ్రమకు ఎంత ఇచ్చినా తక్కువేనని వారు అన్నారు భవిష్యత్తులో కార్మికులకులిఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ముందుంటామని అన్నారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి అవసరం ఉన్న డివిజన్ ప్రజలకు అలాగే సహకరించాలని ఈ సందర్భంగా కార్మికులను కోరారు కోరారు ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ తోట రమేష్, వంగాల వెంకట్ ఎస్కే బాబా సిహెచ్ కృష్ణ, కృష్ణ నాయక్ పిట్టల ప్రవీణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గాంధీ-చౌక్ శ్రీ వరప్రదాత షిర్డిసాయి మందిరంలో
## బీదలకు వస్త్రాలను అందజేసిన ఎంపీ వద్దిరాజు





ఖమ్మం(**నేటి శుభోదయ**): ,దసరా పర్వదినాన బాబా వారు సమాధి అయిన రోజు సందర్భంగా గాంధీచౌక్ శ్రీ వరప్రదాత షిర్డిసాయి బాబా మందిరంలో బీదలకు చీరలు , లుంగీలు , టవల్ లు వంటి వస్త్రాలను ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంపీ వద్దిరాజు రవి గాయత్రి చేతుల మీదుగా అందజేశారు . అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు , అర్వపల్లి నిరంజన్ , కురువెళ్ళ వెంకట జగన్ మోహన్ రావు , పీవీడీ ప్రసాద్ , కాకరపర్తి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ను కలిసిన ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు



(**నేటి శుభోదయ**): దసరా పురస్కరించుకుని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను ఆ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలిపారు.


## గిరిజనుల సాంప్రదాయాలకు ప్రతీక ముత్యాలమ్మ పండుగ



కేశంపేట(**నేటి శుభోదయ**): గిరిజనుల సాంప్రదాయాలు, ఆచారాలు, నమ్మకాలను ప్రతిబింబించే ప్రత్యేక పండుగ ముత్యాలమ్మ పండుగని సింగిల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామపంచాయతీ సచివాలయంలోని బాల్య తండాలో గిరిజనుల సాంప్రదాయ పండుగ అయిన ముత్యాలమ్మ పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సమాజంలో ముత్యాలమ్మను ఒక శక్తి రూపమైన గ్రామ దేవతగా పూజిస్తారన్నారు. దసరా పండుగ సమయంలో, గిరిజనులు తమ ఆచార ప్రకారంగా దేవతను కొలిచి, ఆయుధ పూజలు చేస్తారు. గ్రామ దేవతకు కూరగాయలు, పండ్లతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి పల్లకీ ఊరేగింపు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాడమోని శేఖర్ గౌడ్, రాజు నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు...

## విజయదశమి పర్వదినం రైతు సోదరుల
## ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపుతుంది

### రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (**నేటి శుభోదయ**): విజయదశమి, దసరా పర్వదినం తెలంగాణ రాష్ట్ర ప్రజల, రైతు సోదరుల జీవితాల్లో సంతోషాన్ని నింపుతుందని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దసరా సందర్భంగా శనివారం కొత్వాల పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం పెద్దమ్మతల్లి , సూరారం నర్సమ్మతల్లి , పాత పాల్వంచ లోని మైసమ్మతల్లి దేవాలయాల్లో పూజలు జరిపారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి నిలుస్తుందన్నారు. గత 9 రోజులుగా దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలు జరుపుకొని, దసరా పండుగ రోజు ప్రజలందరూ తమ కుటుంబసభ్యులతో ఆనందంగా, ప్రశాంతంగా గడపాలని అమ్మవారిని వేడుకున్నానని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, బానోత్ బాలాజీ, గంధం నర్సింహారావు, కామచారి, చౌగాని పాపారావు, జామ్లా, శంకర్, భావ్ సింగ్, జక్కుల, మసనం శరత్, వంగా రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విజయదశమి వేడుకలు



ఖమ్మం(**నేటి శుభోదయ**): నగరం ట్రంక్ రోడ్ లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం లో విజయదశమి శమీ పూజలు ఘనంగా జరిగాయి. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ధర్మ కర్తల మండలి చైర్మన్ , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. చెడుపై మంచి గెలుపుకు నిదర్శనంగా మహిషాసురుని మర్దిని అమ్మవారిని ఘనంగా పూజించుకున్నారు.





అమ్మవారి దర్శనంతో సకల శుభాలు చేకూర్తాయని దసరా రోజు ఏ పని ప్రారంభించిన విజయం చేకూరుతుందని భక్తుల నమ్మకమని తిలకి ఈ సందర్భంగా తెలిపారు. అమ్మవారి దర్శనంతో ధైర్యం, స్థైర్యం, విజయం సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి అనుగ్రహమునకు పాత్రులు అయ్యారని తిలక్ తెలిపారు.

## గూడెంలో ఘనంగావిజయదశమి వేడుకలు

### పాల్గొన్నఎమ్మెల్యే కూనంనేని
### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
### టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (**నేటి శుభోదయ**): కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన జమ్మి పూజలో ఎమ్మెల్యే కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. కార్యక్రమాన్నుద్దేశించి వక్తలు మాట్లాడుతూ సృష్టిలోని జీవులకు బాధలు పెరిగినప్పుడు, లోకంలో పాపం హద్దు మీరినప్పుడు దేవతలు దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడం కోసం జీవుల రూపంలో అవతరించి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేస్తూ ఉంటారన్నారు. ఇతరులకు హాని కలిగించకుండా మంచి చేసే గుణం మనుషుల్లో అలవర్చుకోవాలని అన్నారు. సమాజంలో మన కళ్ళ ముందు కౌరవులు పాండవుల పాత్రలు ఎలా ఉన్నాయో అందరికీ తెలుసని, మనిషి పరివర్తన చెందాలని వారి గుణాల్లో మార్పు రావాలని, అందరూ ఏకతాటిపైకి వచ్చి సమైక్యంగా దేశ సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, అనుబంధ నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు
## కల్లోజి శ్రీనివాస్ కు మాతృ వియోగం

### నివాళులర్పించిన టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు




భద్రాద్రి కొత్తగూడెం (**నేటి శుభోదయ**): సీనియర్ పాత్రికేయులు టి యు డబ్ల్యూ జె (టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి కల్లోజి జయమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. హేమచంద్రాపురంలోని వారి నివాసం వద్ద టి పి సి సి సభ్యులు నాగా సీతారాములు జయమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కల్లోజి శ్రీనివాస్ ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. పరామర్శించిన వారిలో యల్లావులపాపారావు, బొబ్బల వెంకట్ యాదవ్, కొలకాని హుస్సేన్, తరాల కుమార్, ముత్యబోయిన రాములు, ఎల్లావుల మోహన్ రావు, ఎల్లావుల జగన్మోహన్ రావు, ఎల్లావుల వెంకటేశ్వర్లు, చిన్న రాములు, సీనియర్ పాత్రికేయులు మోటమర్రి రామకృష్ణ, వట్టి కొండ రవి, సీమకుర్తి రామకృష్ణ, నరేష్, ఇనిగాల మొగిలి, చదలవాడ సూరి, చింతల చిరంజీవి తదితరులు ఉన్నారు.

## చేబ్రోలు సైదులకు నివాళులు అర్పించిన
## మాజీ జడ్పిటిసి బానోత్ కొండ

### శోకసముద్రంలో మిత్ర బృందం



రాథోడ్ (**నేటి శుభోదయ**): బోనకల్, అక్టోబర్ 13 :- మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన చేబ్రోలు సైదులు (41) అకాలముగా మరణించడంతో ఆయన మిత్రబృందం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా... బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ... సైదులు అతి చిన్న వయసులోనే ఇలా మరణానికి చేరుకోవడం చాలా బాధాకరమని చిన్ననాటి నుండి పరిచయస్తుడని గతంలో సిఐటియు లో పనిచేసే సమయంలో ఎంతో ఉత్సాహంగా ఉండేవాడని , ఆప్త మిత్రులలో ఒకరైన సైదులు ఇలా అర్ధాంతరంగా మమ్మల్ని విడిచి వెళ్లడంతో మనసు కలచి వేసిందని, దసరా పండుగ పూట ఇలా జరగడంతో వారి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయని , సైదులుకు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారని కొండ బాధపడ్డాడు. నివాళులర్పించిన వారిలో సైదులు మిత్రబృందం బాధావతు హుస్సేన్, నీలకంఠ రాము, తేలూరి రమేష్, రంగా జనార్ధన్, అంతోటి ఆదినారాయణ, గోంగూర రమేష్, మోదుగుల శీను, నిమ్మ తోట రమేష్, ఆవుల నాగేశ్వరావు తదితర మిత్రులు సైదులుకు నివాళులర్పించారు.



## బోరింగ్ పంపును బాగు చేయండి

### ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
### మరమ్మతు చేయించాలంటూ నిరసన





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (**నేటి శుభోదయ**): సుజాతనగర్ గ్రామపంచాయతీ అంబేద్కర్ నగర్ లో శిథిలావస్థకు చేరిన బోరింగ్ పంపును వెంటనే రిపేరు చేయాలని కోరుతూ ఆదివారం ఐక్యవేదిక నాయకులు కాలనీ వాసులతో కలిసి పంపు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ నీళ్ల బోరింగ్ పంపు రిపేరుకు గురై నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులందరూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమని, ఈ ప్రాంత వాసులకు నీళ్ళు కావాలంటే ఈ బోరింగ్ పంపు ఒక్కటే ఆధారమని, మహిళలు రోజువారి వాడుకునేందుకు బోరింగ్ ఎంతో ఉపయోగపడుతుందని, గతంలో పలుమార్లు ఇదే పరిస్థితి నెలకొన్నదని ,దానికి నామమాత్రంగా రిపేర్ చేయడం వలన మరల ఇలాంటి పరిస్థితి వచ్చిందని, నామమాత్రపు పనులు కాకుండా శాశ్వత మరమ్మతులు చేయాలని అన్నారు. పంచాయతీ ద్వారా రోజు వచ్చే పంపులు అనివార్య కారణాలవల్ల రాకపోతే నీళ్ల కోసం మరీ ఇబ్బందులకు కాలనీవాసులు గురవుతున్నారని తెలిపారు.వర్షం వస్తే చాలు బోరింగ్ దగ్గర ఎక్కువ నీళ్లు నిలుస్తున్నాయని ఆ ప్రాంతం బురదమయంగా మారుతుందని, బోరింగ్ చుట్టుపక్కల సిమెంటు పళ్లెం కట్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక మండల సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు ,మాజీ కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ మీరాభి, మండల కమిటీ సభ్యులు మంద చంటి, దంసలపూడి పవన్, కేసు పాక శ్రీను, గుర్రం పవన్, గోపి ,రాంబాబు, కుక్కమూడి అంజమ్మ ,గుర్రం కోటేశ్వరి, కేసు పాక పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కొండ
## గ్రామ నాయకులు విజయ దశమి పండుగ రాజేంద్రనగర్



(**నేటి శుభోదయ**): నియోజకవర్గం గౌరవ ఎమ్మెల్యే శ్రీ. టి.ప్రకాష్ గౌడ్ అన్న గారిని విజయ దశమి పండుగ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి విజయ దశమి శుభాకాంక్షలు తెలుపుతూ అన్న గారి యొక్క ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.. శంషాబాద్ మండల సీనియర్ నాయకులు కే.చంద్రారెడ్డి అన్న గారిని మరియు మాజీ-జెడ్పిటిసి నీరటి తన్విరాజ్ అన్న గార్లను విజయ దశమి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.. శంషాబాద్ మండలం మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా అన్న గారిని విజయ దశమి పండుగ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి విజయ దశమి శుభాకాంక్షలు తెలుపుతూ పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పెద్దగోల్కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేగౌని శ్రీకాంత్ గౌడ్,దేశాపగా బిక్షపతి,ఏ. శ్రీధర్ గౌడ్,సి.శ్రీనివాస్,వై.యాదగిరి,కే. బాబు కిరణ్,ఏ.యాదయ్య గౌడ్, పి.నర్సింహా గౌడ్,రాజ్ శేకర్ రెడ్డి,ఈ.రాజేందర్,కుమార్,ఆరిఫ్,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగోల్కొండ లో అమ్మవారి ముక్కుపుడక ను
## 2,02,000 రూపాయలకు కైవసం చేసుకున్న
## శంషాబాద్ మండల్ బిజెపి ఉపాధ్యక్షుడు దేశపగ రవి



శంషాబాద్ (**నేటి శుభోదయ**): మండల పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గ మాత అమ్మ వారి ముక్కుపుడక ను శనివారం వేలంపాట నిర్వహించారు ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన వేలం పాట లో శంషాబాద్ మండల బిజెపి ఉపాధ్యక్షులు దేశపాగ రవి 2,02,000 /- రూపాయలకు అమ్మవారి ముక్కుపుడకను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా దేశపాగ రవి మాట్లాడుతూ పెద్ద గోల్కొండ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాల తో ఉండాలని పాడి పంటలు వ్యాపార సంస్థలు బాగా అభివృద్ధి చెందాలని దుర్గామాత అమ్మవారిని వేడుకున్నానని చెప్పారు.అనంతరం అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దుర్గామాత దేవినవరాత్రులు పురస్కరించుకొని ముక్కుపుడక కైవసం చేసుకున్నటువంటి అయినటువంటి దేశపాగ రవి మరియు వారి కుటుంబ సభ్యులకి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కమిటీ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు అనేగౌని శ్రీకాంత్ గౌడ్,మంచర్ల యాదయ్య, శ్రవణ్,శ్రీశైలం,రాజు,శ్రీనాథ్,రమేష్,రాజశేఖర్ రెడ్డి,మల్లేష్,నరసింహ,శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనరు.

## పామాయిల్ రైతులకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలి

### పామాయిల్ రైతుల సదస్సులో పాల్గొన్న
### రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(**నేటి శుభోదయ**): పామాయిల్ కు కేంద్ర ప్రభుత్వం తక్షణం మద్దతు ధర కల్పించాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అశ్వారావుపేటలో శనివారం జరిగిన పామాయిల్ రైతుల సదస్సులో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులతో పాటు కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల ను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అశ్వారావుపేట కేంద్రంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే పామాయిల్ పండించే రైతులు ఎక్కువగా వున్నారని, వారికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచి, వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే హన్మంతరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, చౌగాని పాపారావు తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ చెంతకు చేరిన బతుకమ్మలు

**చివరి రోజు వేడుకల్లో పాల్గొన్న వందలాది మహిళలు**

**సందడి గా మారిన పలు కాలనీలు చెరువుల పరిసరాలు**



దమ్మపేట(**నేటి శుభోదయ**): స్థానిక మండల కేంద్రం లో బతుకమ్మ సంబరాలు అంబరాని అంటయి పలు కాలనీలో మహిళలు తీరక్క పూలతో అందంగా పేర్చినా బతుకమ్మలనుకీర్తిస్తూ 11రోజులపాటు జరుపుకున్నా పూలపండుగ శనివారం విజయదశమి రోజు





ముగిసింది. అడపడుచుల ఆట పాటలతో గౌరమ్మ మూరసిపోతుంది తెలంగాణ సాంస్కృతిక బతుకమ్మ చాటి చెప్పాలా వందలాది మహిళలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు అశ్విజ శుద్ధ అమావాస్య రోజున ఏంగిల పూల బతుకమ్మతో ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్క జమ అయ్యే చందమామ అంటు ఆడపడుచులు విజయదశమి రోజున వెళ్ళిరా బతుకమ్మ అంటు వెళ్లి రా అంటు నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. ఉదయం నుంచే అడపడుచులు ఎంతో నిష్ఠతో బుట్టలతో పళ్ళల్లో గుమ్మడి ఆకులను ఉంచి రంగు రంగు పూలతో బతుకమ్మలను పెర్చారు ఆ బతుకమ్మ ల మధ్యలో పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి తోలుతా ఇళ్లలో పూజ చేసి సాయంత్రం నూతన వస్త్రాలు ధరించి మహిళలు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

# తల్లోజు ఆచారి 10,000 /- ఆర్థిక సహాయం

**జంగారెడ్డి పల్లిలో పసుల శివ కుమార్ మృతి**



తలకొండపల్లి (**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామం లో పసుల శివ కుమార్ తండ్రి – రామచంద్రయ్య కొన్ని రోజులు గా అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం తుది శ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న బీజేపీ మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి 10,000 /- పదివేల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తిరుమల రవి గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి నీలకొండ పాండు, జంగారెడ్డిపల్లి బిజెపి కార్యకర్తలు నాయకులు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

# ఆర్థిక సాయం చేసిన డోకూరి ప్రభాకర్ రెడ్డి



తలకొండపల్లి(**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పసుల శివకుమార్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబానికి సంఘీభావం తెలిపి వాళ్ళ నాన్నను ఓదార్చి 3000/- (మూడు వేయిల రూపాయలు) ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు సంఘం నేతకు మాతృ వియోగం

**నివాళులర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (**నేటి శుభోదయ**): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజె 143 జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు కల్లోజి శ్రీనివాస్ తల్లి కల్లోజి జయమ్మ (80) కొత్తగూడెం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని వారి స్వగృహం లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురంకు కుటుంబసభ్యులు తరలించారు. ఆమె మృతదేహాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబిర్ పాషా సందర్శించి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. జయమ్మ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, గెద్దాడు నగేష్, నేరేళ్ల రమేష్, రాజు, యెల్లావుల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# ఖమ్మం రోటరీ నగర్ దగ్గర ఈశ్వర్ జువెల్లర్స్ ని ప్రారంభించిన కమ్మర్తపు మురళి



ఖమ్మం(**నేటి శుభోదయ**): స్థానిక ఖమ్మం నగరంలో రోటరీ నగర్ పెరుమాళ్ళ పెట్రోల్ బంక్ ప్రక్కన ఈశ్వర్ జువెల్లర్స్ వెండి,బంగారు మరియు డైమండ్స్ ఆభరణముల షోరూం ని తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మం 16వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి దంపతులు మరియు 12వ కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు దంపతులు కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా కమర్తపు మురళి మాట్లాడుతూ ఈశ్వర్ జువెల్లర్స్ నందు వెండి బంగారు డైమండ్స్ అభరణములు మంచి నాణ్యత కలిగి క్రొత్త కొత్త మోడల్స్ ఉన్నాయి అంతేకాక వీరు మంచి మంచి స్కీమ్స్ పెట్టారు ఈ సదవకాశాన్ని ఖమ్మం ప్రజలు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో షోరూం ప్రోప్రైటర్ తురికేపల్లి సుజాత ,తురికేపల్లి లత శరబలింగం గుండారపు రమ్య గూడూరు వరుణ్ మహేష్ మరియు బంధు మిత్రులు పాల్గొన్నారు.



# మత సామరస్యాన్ని చాటిన నవరాత్రి ఉత్సవాలు

**ఉత్సవాల నిర్వహణలో యువకుల పాత్ర అభినందనీయం**


**మున్సిపల్, జిపి, పోలీసు శాఖల పనితీరు భేష్**

**సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.ఎస్.కె సాబీర్ పాషా**

**విద్యానగరులో మహాఅన్నదాన కార్యక్రనాన్ని ప్రారంభించిన సాబీర్ పాషా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (**నేటి శుభోదయ**): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ ఆటపాటలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపటమే కాకుండా మత మతసామరస్యాన్ని చాటి చెప్పాయని సిపిఐ భద్రాద్రి జిల్లా ఎస్.కె సాబీర్ పాషా అన్నారు. నవరాత్రి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంటపంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని సాబీర్ పాషా ప్రారంభించారు. తొలత దుర్గాదేవి విగ్రహాన్ని సందర్శించి ప్రజలకు, ఉత్సవ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణలో యువత పాత్ర కీలకంగా నిలిచిందని, మంటపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిరంతరం శ్రమించి ప్రజలను ఒకే తాటిపైకి తెచ్చారని అన్నారు, ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంచేందుకు తమవంతు కృషిచేశారన్నారు. బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాలు, సూచనమేరకు మున్సిపల్, గ్రామపంచాయతీ శాఖలు చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని, అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ చేపట్టిన బందోబస్తు భేషుగ్గా ఉందని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రజలు, ప్రభుత్వ శాఖల అధికారులు కలిసి ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి, పోలిన శీను, పిపి రాధాకృష్ణ, జి.నగేష్, వాసిరెడ్డి ప్రసాద్, రామారావు, కృష్ణమోహన్, చావా శీను, అమర్ నాథ్, భాగం మాధవరావు, నేరేళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంచార ముస్లింలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చెయ్యాలి

ఖమ్మం(**నేటి శుభోదయ**): రాష్ట్ర అధ్యక్షులు షేర్ ఆలీ అధ్యక్షతన జరిగిన సంచార ముస్లింల హక్కుల అవగాహన సదస్సు లో పలువురు పాల్గొని ప్రసంగించారు . రాష్ట్ర అధ్యక్షులు షేర్ ఆలీ మాట్లాడుతూ సంచార ముస్లిం ల స్థితిగతులు సంక్షేమం గురించి పలు అంశాలపై అవగాహన కల్పించారు . సంఘం ఫౌండర్ – స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్ మాట్లాడుతూ... సంచార ముస్లింల వృత్తులు అయిన రాళ్ళు కొట్టడం , భిక్షాటన చెయ్యడం , గారడి , పాముల ఆటలు ఇలా చాలా వృత్తులు దాదాపు అంతరిస్తూ వస్తున్నందున సంచార యువత కు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల బాధ్యత అన్నారు . సంచార ముస్లిం ల రిజర్వేషన్ల పైన మనకే సరైనా అవగాహన లేనికారణంగా సమాజం లో ఉన్న అపోహలు దూరం చెయ్యలేక పోతున్నాము కాబట్టి మన న్యాయమైన హక్కులు తెలుసుకొని సమాజం లో ఉన్న అపోహలు దూరం చెయ్యాలి , రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ 1960 నుండి ఉంది 1994 లో విజయ భాస్కర్ రెడ్డి నిరుపేదముస్లిం లకు కోట కోసం సర్కులర్ జారీ చేసిన సాంకేతిక కారణాల రీత్యా అమలు కాలేదు ఆ తర్వాత పుట్టు స్వామి కమీషన్ వేసి ఆ కమీషన్ నివేదిక ఇచ్చెనాటికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉండడం బాబు ఆ నివేదిక ను బహిర్గతం చెయ్యకుండా దాచిపెట్టడం జరిగింది . 2004 ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ముస్లిం (14) తెగల కు ఎన్నికల్లో 5% రిజర్వేషన్లు ఇస్తానని హామీ ఇచ్చారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 56రోజుల్లో అమలు చేస్తూ సర్కులర్ జారీ చేసింది సుప్రీం కోర్టు సూచనల మేరకు 4% కుదించడం జరిగింది . అప్పటికే ఉన్న రిజర్వేషన్లను హెచ్చుతగ్గులు లేకుండా ఇవ్వడం జరిగింది . వక్ఫ్ బోర్డు లలో కూడా మన ప్రాతినిధ్యం తప్పని సరిగా ఉండాలి . మనకు అభివృద్ధి కావాలంటే ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించినప్పుడే మనకు మన వాటా దక్కుతుందని అన్నారు . కోశాధికారి ఎండి షాదుల్లా , సలహాదారులు ఎండి ముజాహిద్ అద్నాన్ లు మాట్లాడుతూ.. సంచార ముస్లిం ల అభివృద్ధికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చెయ్యాల్సిన అవసరం ఉందని అన్నారు . కార్యక్రమ అనంతరం రాష్ట్ర కమిటీలో సీనియర్ నాయకులను పదోన్నతులు కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు షేర్ ఆలీ , రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జమీల్ , మస్తాన్ గారడి , పొలిటికల్ వైస్ ప్రెసిడెంట్ గా ముస్తఫా పదోన్నతి కల్పించడం జరిగింది . జిల్లా అధ్యక్షులు గా షేఖ్ నజీర్ , సెక్రటరీగా బుడెన్ ఖాన్ , కోశాధికారిగా ఇమామ్ , ఉపాధ్యక్షులుగా నాగుల్ మీరా , ఖాదర్ , జాయింట్ సెక్రటరీ మౌలాలి , యూత్ ప్రెసిడెంట్ గౌసొద్దీన్ , వైస్ ప్రెసిడెంట్ , సెక్రటరీ గా బాబు , జాయింట్ సెక్రటరీ గా అక్బర్ , సేద మియ , సలీం , జిల్లా ముఖ్య సలహాదారులుగా షేక్ హుస్సేన్ సిపిఐ పార్టీ , అల్లా పక్షి , షేక్ హుస్సేన్ సిపిఎం పార్టీ , టౌన్ ప్రెసిడెంట్ గా ఇమామ్ , శుభాని , హుస్సేన్ , అల్లాహ్బక్ష్ , నవాబ్ , సత్తర్ , నగుల్ మీరా , జానీ సాదుల్లా , జావేద్ , ఇజాజ్ , ఆలిం లను ఎన్నుకోవడం జరిగింది .



# మండల కేంద్రంలో అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**బస్టాండుకు బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి.**

**స్టేషన్ బోనకల్ ను ప్రత్యేక పంచాయతీ చేయాలి.**

**పలు సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క వినతిపత్రం.**



రాథోడ్ (**నేటి శుభోదయ**): బోనకల్ : ప్రతిపక్ష రాజకీయ నాయకుల సలహాలు సూచనలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. అభివృద్ధి కోసం అన్ని పార్టీలను కలుపుకుంటూ వారి సలహాలను సూచనలను తీసుకుంటామని ఇంకోసారి రుజువు చేశారు. మధిర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్న మదిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ను శనివారం బోనకల్ మండల తెలుగుదేశం నాయకులు కలసి పలు సమస్యల పరిస్కారాల కోసం వినతి పత్రం అందించడం జరిగినది. మండల కేంద్రంలో మూడో రైల్వే లైన్ నిర్మాణం జరుగుతుందన్న ప్రజాల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ప్రజల సౌకర్యార్థం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, గత కొన్ని రోజులుగా బస్టాండ్ కు బస్సులు రావడం లేదని బస్టాండ్ కి బస్సులు వచ్చేలా అధికారులను ఆదేశించాలని , రావినూతల గ్రామంలోని వాగు వద్ద నుండి రైల్వే గేటు వద్ద ఉన్న ట్యాంకు వరకు ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్ ను నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయాలని, రావినూతల 11, 12వ వార్డు బోనకలు 11, 12 వార్డులను కలిపి స్టేషన్ బోనకల్ గా నూతన పంచాయతీ ని ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్కకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. వినతి పత్రాలను పరిశీలించిన భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి సాదినేని హనుమంతరావు,జిల్లా తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్,ఐటిడిపి నాయకులు షేక్ బాజీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రామనాథం వృద్ధుల సేవాశ్రమంలో నిత్యాన్నదాన 3వ వార్షికోత్సవం



గుంటూరు జిల్లా,మంగళగిరి(**నేటి శుభోదయ**): ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ కందుల నాగార్జున గారు పాల్గొని 111వ నేత్ర పరీక్షా శిబిరం, ఉచిత కళ్లజోళ్ల పంపిణీ మంగళగిరి నగరంలోని రామనాథం చిన్నకోటయ్య శివపార్వతమ్మ వృద్ధుల సేవాశ్రమంలో ఆదివారం వృద్ధులకు నిత్యాన్నదాన కార్యక్రమం 3వ వార్షికోత్సవం, అలానే 111వ నేత్ర పరీక్ష శిబిరం ఉచిత కళ్ళజోళు ృ పంపిణీ కార్యక్రమం ఆశ్రమ అధ్యక్షులు రామనాథం వెంకటేశ్వరరావు, కందుల నాగార్జున గారుఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రతినెలా ఆశ్రమంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత నేత్ర పరీక్ష శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకుని, కళ్ళజోళ్ళు అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి రఘు గురూజీ పాల్గొని సనాతన ధర్మంలోని విజ్ఞాన విషయాలు, ఆరోగ్య పద్ధతులు, మానసిక స్థితి మెరుగుదల తదితర అంశాలను అందరికీ అర్థమయ్యే విధంగా తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో రామనాథం పూర్ణచంద్రరావు, ఆకురాతి శంకరరావు, దీపాల సాంబశివరావు, ఆలపాటి రాధిక, రామనాథం పరమేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు (కాజా),జింకా మల్లేశ్వరరావు, రంగనాయకి తదితర పుర ప్రముఖులు పాల్గొన్నారు...




## మానవత్వం చాటుకున్న వెల్జాల్ డ్రైవర్ యూనియన్ సభ్యులు

**ఎండీ,షకిల్ కు డ్రైవర్ యూనియన్ సభ్యులు ఆర్థిక సహాయం**

**అనారోగ్యం తో బాధపడుతున్న ఎండీ షకిల్**

**వెల్జాల్ డ్రైవర్ యూనియన్ సభ్యులు 50,000/- ఆర్థిక సహాయం**



తలకొండపల్లి(**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన డ్రైవర్ యూనియన్ సభ్యుడు ఎండి షకిల్ బ్రైన్ స్ట్రోక్ రావటం తో గత కొన్ని నెలలుగా ఆనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వెల్ జాల్. డ్రైవర్ యూనియన్ సభ్యులు. ఎండి, షకిల్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 50000/- (అక్షరాలా యాభై వేళ్ళ రూపాయలు ఆర్థిక సహాయం). వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ యూనియన్ సభ్యులు, షకీల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా

## "ఆశ్రయ సేవా సొసైటీ" ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

## బోనకల్ పోలీస్ శాఖ వారి సహకారంతో తేదీ: అక్టోబర్ 21 సోమవారం




రాథోడ్(నేటి శుభోదయ): బోనకల్ , అక్టోబర్ 13 :- పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అక్టోబర్ 21న ( సోమవారం) "ఆశ్రయ సేవా సొసైటీ" ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ వన్ సహకారంతో నిర్వహించే మెగా రక్తదాన శిబిరం పోస్టర్ ను బోనకల్ ఎస్సై కడగండ్ల మధు బాబు,ప్రెస్ క్లబ్1 అధ్యక్షులు దేగల వేలాద్రి లు ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో "ఆశ్రయ సేవా సొసైటీ" వ్యవస్థాపకులు ఇరుగు నవీన్,తగరం రమేష్,ఆర్ఎంపీ ఘనపరపు మురళి పాల్గొన్నారు.అనంతరం ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని,అత్యవసర పరిస్థితుల్లో దాతలు ఇచ్చే రక్తం ప్రాణాలను నిలబెడుతుందని అన్నారు.మండల యువత రక్తదాన శిబిరంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు

# కారు బోల్తా ఒకరు మృతి...ముగ్గురికి తీవ్రగాయాలు



రాథోడ్ (నేటి శుభోదయ): ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ల చెరువు గ్రామ శివారు మునిగేపల్లి సమీపంలోని జాతీయ రహదారి 365 బిబి పై ఆదివారం తెల్లవారుజామున ఓ కారు అతివేగంగా వెళ్తూ అదుపుతప్పి సర్వీస్ రోడ్డు వైపు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు,హైవే పెట్రో సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం%ొ% ఖమ్మం నగరం అజీజ్ గల్లి కాలనీ, ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు హైదరాబాద్ లో శనివారం జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి హాజరై, తిరిగి ఇంటికి వెళ్తుండగా.. కూసుమంచి మండలం జీళ్ల చెరువు గ్రామ శివారు మునిగేపల్లి జాతీయ రహదారి సమీపంలో వారు ప్రయాణిస్తున్న %ూ 04-జుఖీ% -6776 నెంబర్ గల స్విఫ్ట్ డిజైర్ కారు అదుపుతప్పి బోల్తా పడింది.కారులో ప్రయాణిస్తున్న సయ్యద్ మొయినుద్దీన్ అలీ ఖమ్మం నగరంలోని కమాన్ బజార్ వద్ద ఉన్న జామా మసీద్ ఇమామ్ గా ఉన్న మొయినుద్దీన్ అలీ (57) అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్ షఫీ పరిస్థితి విషమంగా ఉంది. కుర్జహాన్, హమీద్ ఖాన్ కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న హైవే పెట్రో సిబ్బంది, పోలీసులు క్షతగాత్రులను 108 ,1033 హైవే పెట్రో అంబులెన్స్ సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిద్ర మత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమనే కోణంలో పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కూసుమంచి ఎస్సై నాగరాజు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏపీలో మద్యం దరఖాస్తుల ఫైనల్ డేటా




అమరావతి: 3396 దుకాణాలకు గాను 89, 882 దరఖాస్తులు దాఖలు దరఖాస్తు ఫీజు

| District | Total No Of Shops Notified | No Of Applications Recei Day |
|---|---|---|
| Tirupathi | 227 | 3920 |
| Sri Satya Sai | 87 | 1518 |
| Bapatla | 117 | 2149 |
| Annamayya | 111 | 2160 |
| Prakasam | 171 | 3466 |
| Palnadu District | 129 | 2639 |
| NANDYAL | 105 | 2221 |
| SPS Nellore | 182 | 3890 |
| Kakinada | 155 | 3332 |
| Chittoor | 104 | 2266 |
| YSR Kadapa | 139 | 3257 |
| Krishna | 123 | 2942 |
| Ananthapur | 136 | 3265 |
| Anakapalli | 136 | 3291 |
| Visakhapatnam | 155 | 4139 |
| PVP Manyam | 52 | 1393 |
| Srikakulam | 158 | 4671 |
| ASR District | 40 | 1205 |
| Dr BR Ambedkar Konaseema | 133 | 4087 |
| Kurnool | 99 | 3046 |
| West Godavari | 175 | 5628 |
| Vizianagaram | 153 | 5241 |
| Guntur | 127 | 4448 |
| East Godavari | 125 | 4384 |
| Eluru | 144 | 5499 |
| NTR Vijayawada | 113 | 5825 |
| Total | 3396 | 89882 |

ద్వారా ప్రభుత్వానికి 1797.64 కోట్ల ఆదాయం దరఖాస్తుల ద్వారా 1500 నుంచి 1600 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసిన ప్రభుత్వం ప్రభుత్వ అంచనాల నుంచి దరఖాస్తు ఫీజు ద్వారా దాదాపు 1800 కోట్ల ఆదాయం ఎన్టీఆర్, గుంటూరు, ఏలూరు జిల్లాలతో పాటు పలు జిల్లాల్లో ఒక్కో దుకాణానికి సరాసరి 50 దరఖాస్తుల దాఖలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి దుకాణానికి సరాసరి 25 దరఖాస్తులు దాఖలు ఈరోజే మద్యం దుకాణాలకు డ్రా మాన్యువల్ పద్ధతి ద్వారా డ్రా తీయనున్న అధికారులు డ్రాలో దుకాణం దక్కించుకున్న వ్యాపారులు.. 24 గంటల్లో లైసెన్స్ ఫీజు చెల్లించాలి ఈనెల 16 నుంచి ఏపీలో అందుబాటులోకి ప్రైవేట్ మద్యం దుకాణాలు ఏపీలో అందుబాటులోకి రానున్న అన్ని బ్రాండ్ల బ్రాండెడ్ మద్యం

# దుర్గామాతను దర్శించుకున్న, శ్రీనివాస్ యాదవ్

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు





తలకొండపల్లి(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ చెన్నంపల్లి గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి.ఎల్ సంగీతశ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు శ్రీనివాస్ యాదవ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి శ్రీశైలం యాదవ్ ,మస్క వెంకటయ్య,సురేష్ రెడ్డి ,చంద్రయ్య గౌడ్,శేఖర్ యాదవ్ ,వేణుగోపాల్, శివరాజ్ గౌడ్, మహేందర్ రెడ్డి ,రాజు యాదవ్ ,విజయ్ రెడ్డి ,వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# బోనకల్ మండలంలో ఘనంగా గల్లా సత్యనారాయణ జన్మదిన వేడుకలు

## గుగులోతు నాగేశ్వరరావు, యార్లగడ్డ రాఘవ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



రాథోడ్(నేటి శుభోదయ): బోనకల్ :- బోనకల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ జన్మదిన వేడుకలు బిజెపి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు నాగేశ్వరరావు , బోనకల్ మాజీ ఉపసర్పంచ్ యార్లగడ్డ రాఘవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మా బోనకల్ మండల వాసి కావడం మాకు గర్వకారణమని ఆయన అంచలంచలుగా ఎదిగి ఈ రోజున జిల్లా పార్టీ అధినేతగా ఎదిగి పార్టీకి ఎన్నో సేవలు అందిస్తున్నారని, ఆయన అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ ఎదుగుదలకు పాటుపడుతున్నారని వారన్నారు. ఆయన జన్మదిన వేడుకలను బోనకల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం సంతోష కరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో... ఆ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు మండల ప్రధాన కార్యదర్శి గంగుల నాగేశ్వరరావు మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మందా రాజ్యం ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మరీదు పరుశురాం మహిళా మోర్చా నాయకురాలు సంగీత యువ మోర్చా జిల్లా నాయకులు జరుపుల బాలకృష్ణ గిరిజన మోర్చా నాయకులు బానోతు నాగేశ్వరరావు బిజెపి నాయకులు మామిళ్ళ కోటేశ్వరరావు గుగులోతు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# బోనకల్ మండలంలో విస్తృతంగా పర్యటించిన బిజెపి నాయకులు

రాథోడ్ (నేటి శుభోదయ): బోనకల్ , అక్టోబర్ 13 :- బీజేపీ రాష్ట్ర నాయకులు తాంద్ర వినోద్ రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ తో కలిసి బోనకల్ మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. మండలంలో సభ్యత్వ నమోదు గురుంచి





వివిధ గ్రామాలలో పర్యటించి గ్రామ నాయకులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు తాంద్ర వినోద్ రావు మాట్లాడుతూ.... ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు బోనకల్ మండల పర్యటనకు రావటం జరిగిందని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈనెల 15వ తేదీ సాయంత్రానికి పూర్తిస్థాయిలో నమోదు చేయించాలని, ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ యొక్క సంక్షేమ పథకాలు, మరొకవైపు దేశం అభివృద్ధిలో ఏ విధంగా దూసుకుపోతున్నటువంటి విషయాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి ప్రచారం నిర్వహించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 88 00 002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పిచ్చి సభ్యత్వం కార్యక్రమం విస్తృత నిర్వహించాలని నాయకులను కార్యకర్తలను



కోరారు. ఈ సందర్భంగా బోనకల్ నాయకులు బోనకల్ మండల కేంద్రంలో శాతవాహన ఎక్స్ప్రెస్ ను హాల్ట్ ఇప్పించటం కోసం కృషి చేయాలని కోరడం జరిగింది. తాంద్ర వినోద్ రావు ఈ విషయాన్ని కేంద్ర మంత్రివర్యులు రాష్ట్ర శాఖ అధ్యక్షులు కిషన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి బోనకల్ మండల కేంద్రంలో శాతవాహన ఎక్స్ప్రెస్ హాల్టు కోసం కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి బోనకల్ మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరావు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జంపాల రవికుమార్, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురామ్ , మండల నాయకులు బోయినపల్లి గోపాల్, బోయినపల్లి సైదులు, భూక్య సైదా తదితరులు పాల్గొన్నారు..

# చంద్రబాబు అంటే ఒక విజనరీ నాయకుడు.......

- సంపదను సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన వ్యక్తి చంద్రన్న....
- జగన్ చేసిన పాపాలు రామకోటి రాసుకుంటే బాగుంటుంది..,..
- చంద్రబాబు ఢిల్లీ వెళ్లారంటే రాష్ట్రానికి నిధులు తెస్తున్నారు...
- ఐదేళ్లు జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు...
- లోకేష్ కృషితో విశాఖ టిసిఎస్ కంపెనీ వచ్చింది...
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్.....



అమరావతి(నేటి శుభోదయ): జగన్ ఓటమి తట్టుకోలేకే కూటమి ప్రభుత్వంపై పిచ్చి వాగుడు వాగుతున్నారని. గుడ్ బుక్ రాస్తున్నామని జగన్ చెప్పడం ఆశాస్పదంగా ఉందని ఆ బుక్ లో రాష్ట్రానికి చేసిన అన్యాయం ఆరాజకాలు పాపాలు అక్రమ అరెస్టులు రాస్తే బాగుంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు అంటే ఒక విజనరీ నాయకుడని అభివృద్ధికి చిరునామా చంద్రబాబు అని చంద్రబాబు సంపదను సృష్టించి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మకంతోనే జగన్ చేసిన పాపాలకు పరిహారంగా చంద్రబాబు 146 స్థానాలు ఆంధ్ర ప్రజలు కట్టబెట్టి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించారని అది మరచి వైసిపి నేతలు పిచ్చివాగుడు వాగుతున్నారని ఆయన అన్నారు జగన్ గుడ్ బుక్ రాస్తామని అంటున్నాడని రాష్ట్రములో ఐదేళ్లలో జగన్ చేసిన పాపాలు రామకోటి రాసుకుంటే ఆయనకు పుణ్యమైన దక్కుతుందని ఆయన సలహా ఇచ్చారు జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి చంద్రబాబును లోకేష్ లను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు త్వరలోనే వైసిపి దుకాణం శాశ్వతంగా మూతపడుతుందని ఆయన జోస్యం చెప్పారు వైసిపి అప్పులు చేస్తే మేము పెట్టుబడును తీసుకొస్తున్నామని చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వ్యక్తులు కదుతున్నారని ఏపీకి ఐటీ సంస్థలు తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయని ఆయన తెలిపారు పెట్టుబడులపై జగన్ ఏనాడైనా ఆలోచించారా అని ఆయన ప్రశ్నించారు 32 మంది ఎంపీలు ఉన్న కేంద్రం నుంచి జగన్ నిధులు తెచ్చారా అని ఆయన విమర్శించారు జగన్ ఢిల్లీ వెళ్తే ఆయన వ్యక్తిగత పనులే తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధికి నిధులు అడగలేదని ఆయన ఎద్దేవా చేశారు చంద్రబాబు ఢిల్లీ వెళ్లారంటే రాష్ట్రానికి నిధులు మంజూరు చేయిస్తున్నారని ఆయన తెలిపారు గాడితప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు అమరావతి రాజధాని పనులు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు రాష్ట్ర అభివృద్ధి పనులకు కేంద్రం నుంచి నిధులను చంద్రబాబు తెస్తున్నారని ఆయన తెలిపారు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్ గద్దించి చంద్రబాబుకు 164 స్థానాలు ఇచ్చి ముఖ్యమంత్రిగా గద్దెక్కించిన ప్రజలు రాష్ట్ర అభివృద్ధి కోరుకుంటున్నారని ఆ పని కూటమి ప్రభుత్వం చంద్రబాబు చేస్తున్నారని ఆయన తెలిపారు మంత్రి లోకేష్ కృషితో విశాఖకు టిసిఎస్ వచ్చిందని చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ఏపీకి పెట్టుబడులు పెడతామని పారిశ్రామిక వ్యక్తులు క్యూ కడుతున్నారని ఆయన తెలిపారు జగన్ ఏనాడైనా పరిశ్రమల గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించారా అని ఆయన ప్రశ్నించారు ఏపీకి వచ్చిన పరిశ్రమల కంపెనీలను జగన్ తరిమేసారని ఆయన విమర్శించారు జగన్ సైగ చేస్తే తెలుగుదేశం పార్టీ ఉండదని మాజీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు తెలుగుదేశం పార్టీ అన్న ఎన్టీ రామారావు నందమూరి తారకరామారావు వేసిన వృక్షమని తెలుగుదేశం పార్టీని ఎవరు ఏమీ పీకలేరని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీకి 80 లక్షల సభ్యత్వం గల ఏకైక పెద్ద పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ జోలికి ఎవరొచ్చినా మాడి మసైపోతారని ఆయన తెలిపారు తప్పు చేసిన వారు ఎవరైనా తప్పించుకోలేరని జగన్ పదకొండు సిబిఐ తొమ్మిది ఈడీ కేసుల్లో ఉన్న జగన్ బయట తిరుగుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు రాష్ట్రంలో ఎక్కడ చూసినా జగన్ చేసిన కనిపిస్తున్నాయని ఐదేళ్లు జగన్ చేసిన మంచి పని ఒకటి లేదని ఆయన అన్నారు రాష్ట్రాన్ని 14 లక్షల కోట్ల అప్పులు ఉంచడం తప్ప జగన్ చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు జగన్ రాసేది గుడ్ బుక్ కాదని. రాష్ట్రములో ఐదేళ్లు జరిగిన అరాచకాలు ఇసుక మైనింగ్ దోపిడీలు అక్రమ కేసులు అక్రమ అరెస్టులు జగన్ చేసిన పాపాలను ఆ గుడ్ బుక్ లో రాస్తే బాగుంటుందని ఆయన సలహా ఇచ్చారు

# సాయి మందిరంలో ఘనంగా పుణ్య తిథి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటి శుభోదయ): భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా మందిరంలో విజయదశమి రోజున శ్రీ షిరిడి సాయిబాబా వారి పుణ్యతిది ( బాబా వారు మహాసమాధి చెందిన రోజు) పురస్కరించుకొని ఉదయం బాబా వారికి పాలతో అభిషేకం జరిపారు. నూతన వస్త్రాలు అలంకరించి స్వర్ణాభరణాలు దరింపచేసి హారతి పాడారు. శ్రీ షిరిడి సాయిబాబా విజయదశమి పర్వదినాన సమాధి చెందిన రోజు అయినందున భద్రాచలం బాబా ఆలయంలో పుష్పాలతో బాబా వారి సమాధి అలంకరణ ఏర్పాటు చేశారు. భక్తులు బాబా వారి ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం చిత్తజల్లు నాగ రమేష్ జ్ఞాపకార్థం వారి కుమార్తెలు అన్నదానం జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి చారు గుండ్ల సుబ్రహ్మణ్యం, కోశాధికారి కుంచాల రమేష్, సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు, మందరపు నాగరాజు, అబ్బినేని శ్రీనివాసరావు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# జిమ్ సెంటర్ ను ప్రారంభించిన ఆర్జే సి కృష్ణ



ఖమ్మం(నేటి శుభోదయ): స్థానిక గొల్లగూడెం రోడ్ లో ఏర్పాటు చేసిన ఫిట్ నెస్ హేవన్ జిమ్ సెంటర్ ను డిసిసిబి మాజీ చైర్మన్ కురాకుల నాగ భూషణం, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ లతో కలిసి ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల





అధినేత గుండాల కృష్ణ ఆదివారం ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక దారుఢ్యం తో మానసిక దారుఢ్యం అనుసందానం గా ఉంటుందని, అందుకే ప్రతీ ఒక్కరూ శారీరక దారుఢ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు.జిమ్ సెంటర్ ద్వారా ఆరోగ్యం పెంచుకోవాలని సూచించారు.ఈ జిమ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వివిధ రకాల పరికరాలు మన శరీరం లోని అణువణువు ను కదిలింప చేసి ఆరోగ్యాన్ని పెంచుతాయన్నారు.జిమ్ సెంటర్ ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిర్వాహకులు గుండాల అఖిల్ మట్లాడుతూ ఈ సెంటర్ లో వ్యక్తి గత శిక్షణ ఇవ్వ బడుతుందని తెలిపారు.

# పాల్వంచలో పలు శుభకార్యాల్లో పాల్గొన్న



కొత్వాల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటి శుభోదయ): పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ఆశీర్వదించారు. పాత పాల్వంచ నివాసి నిమ్మల వీరభద్రం కుమార్తె ఓణీల అలంకరణ వేడుకల్లో కొత్వాలపాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. పాత పాల్వంచ నివాసి పెనుగొండ వినోద్ కుమార్ కుమార్తె ఓణీల అలంకరణ వేడుకల్లో కొత్వాల పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నివాసి అంజూరి సాయిబాబు మనుమరాలు నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో కొత్వాల పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. పాల్వంచ గట్టాయిగూడెం నివాసి చనుమోలు శ్రీనివాస్ సోదరి విందులో కొత్వాల పాల్గొన్నారు. సాక్షి విలేకర్ గగనం శ్రీనివాస్ కుమార్తె నిశ్చియ తాంబూల వేడుకల్లో కొత్వాల పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ

## పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

## మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ కు సూచన



ముత్తారం మండల (నేటి శుభోదయ): అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గాజర్ల హరీష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కరీంనగర్ భద్రకాళి హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు యువ నాయకులు దుదిల్ల శ్రీను బాబు ఆదేశానుసారం వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి డాక్టర్ కిషోర్ తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ అన్నారు. వారి వెంట అడవి శ్రీరాంపూర్ తాజా మాజా ఎంపిటిసి దొడ్డ గీతారాణి పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం

**జంగారెడ్డి పల్లి గ్రామంలో పసుల శివ అనే యువకుడు మృతి**



తలకొండపల్లి(**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామంలో పసుల శివ అనే యువకుడు కొద్ది కాలంగా కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ ఆదివారం మరణించడం జరిగింది. విషయం జంగారెడ్డిపల్లి గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలతో విషయం తెలుసుకొని మిషన్ భగీరథ మాజీ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ పసుల శివ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 1,16,000 /- రూపాయలు. ఆర్థిక సహాయంగా అందజేశారు అదేవిధంగా పసులో శివ ఇద్దరు పిల్లల చదువుల బాధ్యత దాన్ని తీసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాధేయ్ కన్స్ట్రక్షన్స్ కస్టమర్లు, సిబ్బందికి డాండియా ఉత్సవం నిర్వహించింది





సికింద్రాబాద్ జిల్లా (**నేటి శుభోదయ**): రాధేయ్ కన్స్ట్రక్షన్స్ ఇటీవల తన మేనమార్జి కస్టమర్లు మరియు అంకితమైన సిబ్బందితో కలిసి డాండియా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. రంగుల కళలతో, ఉత్సాహభరిత నృత్యాలతో మరియు పండుగ వాతావరణంతో ఈ కార్యక్రమం కేవలం ఒక సాంప్రదాయ ఉత్సవం కాకుండా, సంస్థ తమ సముదాయంతో కలుపుకునే బలమైన సంబంధాలను ప్రతిబింబించింది. రాధేయ్ కన్స్ట్రక్షన్స్‌లో, ప్రయాణం ఆస్తి విక్రయంతో ముగియదు. సంస్థ నిలకడగా మద్దతు మరియు అనుసంధానం అందిస్తూ, కీ ఇవ్వబడిన తర్వాత కూడా ఒక నిరంతర ప్రయాణంగా, బలమైన సంబంధాలను నిర్మించడంలో విశ్వాసం కలిగిస్తుంది. ఈ డాండియా ఉత్సవం, రాధేయ్ యొక్క ఈ కట్టుబాటు కు సాక్ష్యం, ఇది కేవలం లావాదేవీ కాదుఇది ఒక నిరంతర భాగస్వామ్యం అని చూపించింది. ఈ కార్యక్రమం రాధేయ్ కన్స్ట్రక్షన్స్ పోషిస్తున్న సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించింది, సాంప్రదాయాన్ని ఐక్యతతో కలిపి, కస్టమర్లను రాధేయ్ కుటుంబం భాగంగా విలువైనవారిగా భావించేలా చేసింది. సందర్భంగా ప్రసంగిస్తూ - శ్రీ రాధేయ్ దగ్గుమల్ల - ఎమ్.డి - రాధేయ్ గ్రూప్, అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "మా విశ్వసనీయత, విలువ మరియు సమయానికి డెలివరీకి పేరొందిన సంస్థగా, మా వినియోగదారులు మా ఆహ్వానాన్ని స్వీకరించి పెద్ద ఎత్తున హాజరయ్యారు, నన్ను ఎంతో సంతోషపరిచారు" అన్నారు. ఈ దసరా వేడుకలో పాల్గొని ఉత్సవాన్ని మా వెంట నిర్వహించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## బతుకమ్మ సంబరాల్లో శ్రీనివాస్ యాదవ్,మూజీబ్ ఉర్ రహమాన్


**మాదయి పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ**



తలకొండపల్లి(**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మాదయి పల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్,శ్రీనివాస్ యాదవ్,మాజీ జడ్పి కోఆప్షన్ మెంబర్ మూజీబ్ ఉర్ రహమాన్ పాల్గొని మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడుకోవడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నాయకుడు శేఖర్ వచ్చిన అతిథులకు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మహిళలతో కొద్దిసేపు బతకమాడిన నాయకులు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## గీత కార్మికుడు తాటి శంకర్ కు తీవ్ర గాయాలు....



పెద్దపల్లి, మంథని (**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా మంథని :ఈత చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రంలోని బోయిన్ పేట గ్రామంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది... గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గౌడ వృత్తిలో కొనసాగుతున్న తాటి శంకర్,అనే గీత కార్మికుడు ఆదివారం ఉదయం ఈత చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయని, తెలిసింది.. దీంతో మంథని మండలం లోని బోయిన్ పేట గ్రామ స్తులు చికిత్స నిమిత్తం మంథనిలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా. గీత కార్మికుడు శంకర్ ను పరిశీలించిన వైద్యులు ఆపరేషన్ చేయాలని నిర్ధారించడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.. నిరుపేద కుటుంబానికి చెందిన తాటి శంకర్ అన్ని విధాల ప్రభుత్వపరంగా ఆదుకోవాలని, మంథని గౌడ సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు కోరారు.

## రేపు ఏపీలో లాటరీ ద్వారా మద్యం షాపుల కేటాయింపు



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఏపీలో మద్యం షాపులకు మొత్తం 89,882 దరఖాస్తులు దరఖాస్తులతో ప్రభుత్వానికి రూ. 1,797 కోట్ల ఆదాయం ఎన్టీఆర్ జిల్లాలో 113షాపులకు అత్యధికంగా 5,825 దరఖాస్తులు ఏపీలో ఈ నెల 16 నుంచి కొత్త మద్యం పాలసీ అమలు..

# ప్రొఫెసర్ సాయిబాబా కు ఘనంగా కొవ్వొత్తులతో నివాళ్లు...

## ప్రజా సంఘాల నాయకులు...



మంథని, పెద్దపల్లి (**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా మంథని ప్రొఫెసర్ సాయిబాబా అకాల మరణం ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటు.... మంథని ప్రధాన చౌరస్తాలో ప్రొఫెసర్ సాయిబాబా గారి చిత్రపటానికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించిన ప్రజాసంఘనాయకులు మంథని పట్టణం ప్రధాన కూడలిలో గల అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా గారి అకాల మరణానికి శ్రద్ధాంజలి ఘటించి కొవ్వొత్తులతో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది కేతిరెడ్డి రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా ప్రజాక్షేత్రంలో కవిగా రచయితగా విద్యావేత్తగా పౌరహక్కుల సంఘం నాయకునిగా సామాజిక చైతన్య కార్యక్రమాల్లో పాల్గొని కుల మత రహిత సమసమాజ నిర్మాణానికి తన గళంతో చైతన్య పరుస్తూ పాలక పక్ష ప్రభుత్వాల దళిత గిరిజన ఆదివాసి లపై జరుగుతున్న అమానుషలపై ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక ఉద్యమాలు నిర్మించారు..ఇది జీర్ణించుకొని కేంద్రం లోని మత తత్వ బిజెపి ప్రభుత్వం 2014లో మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని అభియోగం మోపి ప్రొఫెసర్ సాయిబాబా గారిపై ఉ. పా చట్టం ప్రయోగించి ముంబై జైల్లో 9 సంవత్సరాల పాటుగా జైలు శిక్ష విధించారని సాయిబాబా గారి పైన అభియోగాలు నిరూపణ కానందున ఈ ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు సాయిబాబా గారినీ విడుదల చేయాలని తీర్పునివ్వడంతో విడుదల ఐన తరువాత గత ఆరు నెలల నుండి అస్వస్థతకు గురై అనారోగ్యంతో చనిపోవడం జరిగిందని ప్రజాస్వామిక ఉద్యమాలపై ఉక్కు పాదం మోపితే ప్రజలు ప్రభుత్వాలకు తప్పకుండా బుద్ధి చెబుతారని వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంథని మధు, అభ్యుదయ గాయకుడు ఏట రవి, నాయకులు బూడిద తిరుపతి, బెజ్జంకి డిగంబర్, వేల్పుల గట్టయ్య, అడిచర్ల సమ్మయ్య, పవి%×=ఎ% రాజు తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**పాల్గొన్న శ్రీనివాస్ యాదవ్, డోకురు ప్రభాకర్ రెడ్డి, ముజిబ్ ఉర్ రహమాన్**

**గ్రామం ఆడపడుచులు బతుకమ్మ సంబరాల్లో మునిగిపోయారు**

**కన్నుల పండుగగా వెల్జాల్ లో సద్దుల బతుకమ్మ సంబరాలు**



తలకొండపల్లి(**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి



మండలం వెల్జాల్ గ్రామం శ్రీ భవాని మాత ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్,శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి,మాజీ జడ్పి కోఆప్షన్ మెంబర్ మూజీబ్ ఉర్ రహమాన్ పాల్గొని మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం దసరా పండగ




అనంతరం గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగగా జరుగుతాయి. ఈ బతుకమ్మ పండుగ చూడడానికి గ్రామంలోని మహిళలందరూ, ఆడపడుచులు,ఉత్సాహంగా బతుకమ్మ ఆడుకోవడం జరుగుతుంది. రకరకాల పువ్వులతో బతుకమ్మను తయారుచేసి గౌరమ్మను భక్తితో పూజించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సంతోషంగా బతుకమ్మ ఆడుకోవడం జరిగింది. అనంతరం మహిళలతో కొద్దిసేపు బతకమాడిన నాయకులు. అనంతరం గ్రామంలోని సహదేవి సముద్రం చెరువులో బతుకమ్మలను నిమర్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపిటిసిలు శ్రీనివాసమూర్తి,అంబాజీ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ కూన రవికుమార్,మాజీ ఉప సర్పంచ్ అజీజ్, తాజా మాజీ వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,అన్ని పార్టీల నాయకులు గ్రామ ప్రజలు, మహిళలు,చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో ఈనెల 17న సెలవు?



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఈనెల 17వ తేదీన అన్ని జిల్లాల్లోనూ ఈ పండుగను అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వం గతంలోనే ఈ నిర్ణయం తీసుకోగా.. తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మరో వైపు వాల్మీకి మహాసేన నేతలు అక్టోబర్ 17న సెలవు దినంగా కూడా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు..

## కలెక్టరేట్‌లో గన్‌తో కాల్చుకుని హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య..



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): మహబూబాబాద్ - కలెక్టరేట్‌లో ట్రెజరి స్ట్రాంగ్‌రూమ్ వద్ద విధులు నిర్వహిస్తున్న గుండెబోయిన శ్రీనివాస్ అనే హెడ్ కానిస్టేబుల్ గన్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఎల్ఆర్ గన్‌తో గుండెపై కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న హెడ్ కానిస్టేబుల్.ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది...

## డ్వాక్రా మహిళలకు రూ.5 లక్షల వడ్డీ లేని రుణం



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): ఏపీ డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ మహిళలకు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో రూ.50 వేల రాయితీ కూడా ఇవ్వనుంది. రాయితీ పోనూ మిగతా రుణంపై వడ్డీ ఉండదు. వ్యాపారం, చిన్నతరహా కుటీర పరిశ్రమలు, తయారీ, సేవా రంగంలో ఉన్నవారికి ఈ రాయితీ రుణాలు ఇవ్వనుంది. తీసుకున్న మొత్తాన్ని 24 నుంచి 60 నెలల్లో వాయిదా పద్ధతుల్లో తీర్చాల్సి ఉంటుంది. రాయితీని చివర్లో మినహాయిస్తారు.

## మద్యం ధరలపై ఏపీలో చట్ట సవరణ..

**విదేశీ బాటిళ్ల ఎమ్మార్పీపై అదనపు ప్రివిలేజ్ ఫీజు**



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): భారత్‌లో తయారయ్యే విదేశీ మద్యం బాటిళ్ల ఎమ్మార్పీ ధరకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టసవరణ చేసింది. ఈమేరకు అదనపు ప్రివిలేజ్ ఫీజు విధిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. అదనపు ప్రివిలేజ్ ఫీజు కింద చిల్లర కాకుండా తదుపరి పది రూపాయలకు పెంచుతూ సవరణ చేశారు. దీంతో ఎమ్మార్పీ ధర రూ.150.50గా ఉంటే రూ.160కి పెంచేలా అదనపు ప్రివిలేజ్ ఫీజు ఉండనుంది. రాష్ట్ర గవర్నర్ ఆమోదం మేరకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు...

## పిడిఎఫ్ రైస్ ను అక్రమంగా తరలిస్తున్న



**వాహనాన్ని సీజ్ చేసిన అధికారులు.**

**తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్ కృష్ణాజిల్లా.**

విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): పిడిఎస్ రైస్ ను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి, ఇద్దరు వ్యక్తులను ఏకమూరు సెంటర్ నందు అరెస్టు చేయడం జరిగింది. మైలవరంకు చెందిన వలస గంగరాజు అనే అతను టాటా ఇంట్రా వి 30 ఏకమూరు వద్ద నుండి ఉయ్యూరు చెందిన కంతేటి నిరంజన్ కు చెందిన 85 పిడిఎస్ రైస్ బస్తాలను నూజివీడు కి చెందిన సోల రాముకు తరలిస్తూ ఉండగా తోట్లవల్లూరు పోలీసు వారు డీటీ , పిడిఎస్ , రెవెన్యూ వారి సమక్షంలో రైడ్ చేయడం జరిగింది. సుమారు 42 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ వెహికల్ తో పాటు ను సీజ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని

**ప్రముఖ సినీ హీరో, మెగాస్టార్ చిరంజీవి వారు కలిశారు.**



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఎపిలో వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి తన తరపున రూ.50 లక్షలు, హీరో రామ్ చరణ్ తరపున రూ.50 లక్షల విరాళం అందించారు. విరాళం చెక్కులు అందించేందుకు తన నివాసానికి వచ్చిన చిరంజీవి వారికి సాదర స్వాగతం పలికిన సిఎం చంద్రబాబు వారు భేటీ అనంతరం కారు వరకూ వెళ్లి వీడ్కోలు పలికారు...

**విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): టీడీపీ సెంట్రల్ ఆఫీస్ - సీబీన్ నివాసం పై దాడి కేసు సీఐడి కి అప్పగించిన ఏపీ సర్కార్...**



## శ్రీ శివశక్తి సేవా సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దుర్గమ్మ అనుపు మహోత్సవం

**- దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా**



**విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): విశాఖపట్నం జిల్లా గాజువాక పెద్దగంట్యాడ న్యూ దిబ్బపాలెం పునరావాస కోలనీలోని శ్రీ శివశక్తి సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారి అనుపు మహోత్సవం కనుల పండువగా జరిగింది. ముఖ్య అతిథిగా 64 వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్ర మంలోకమిటీ సభ్యులు పోలవరపు రమణబాబు (అడ్వకేట్), హరి ప్రకాష్, సమ్మిడి సురేష్, మంగరాజు, సమ్మిడి ఆనంద్,గౌరీ బాబు, రాము,గోపాలకృష్ణ, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు**



## "మహాయుతి"లో లుకలుకలు..
## కేబినెట్ నిర్ణయాలపై అజిత్ పవార్ అసంతృప్తి..




**న్యూఢిల్లీ,:** మహారాష్ట్ర ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. మరోసారి అధికారంలోకి రావాలని బీజేపీ -శివసేన(షిండే)- ఎన్సీపీ(అజిత్ పవార్)ల "మహాయుతి" కూటమి భావిస్తుంటే, బీజేపీ కూటమికి ఎలాగైనా చెక్ పెట్టాలని కాంగ్రెస్-శివసేన(ఠాక్రే)-ఎన్సీపీ(శరద్ పవార్)ల "మహావికాస్ అఘాడీ" భావిస్తోంది. నవంబర్ నెలలో ఎన్నికలు ఉండే అవకాశం కనిపిస్తోంది. ఇదిలా ఉంటే, తాజాగా మహారాష్ట్ర అధికార "మహాయుతి" కూటమిలో విభేదాలు కనిపిస్తున్నాయి. తాజాగా ఈరోజు జరిగిన కేబినెట్ సమావేశంలో సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. కేవలం సమావేశం ప్రారంభమైన 10 నిమిషాలకే అజిత్ పవార్ బయటకు వచ్చేశారు. కేబినెట్ ప్రతిపాదనలను ఆమోదించేందుకు అజిత్ పవార్ నిరాకరించినట్లు సమాచారం. మొత్తంగా కేబినెట్ 38 నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. వీటి గురించి ముందస్తు నోటిఫికేషన్ లేకపోవడం, సమాచారం ఇవ్వకపోవడంపై అజిత్ పవార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సరైన ప్రోటోకాల్ పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. రతన్ టాటాకి కేబినెట్ సంతాపం తెలిపిన తర్వాత అజిత్ పవార్ సమావేశం నుంచి బయటకు వచ్చారు. మహారాష్ట్ర ఎన్నికల ముందు ఇదే చివరి కేబినెట్ సమావేశం. ఆర్థిక ప్రతిపాదనల్ని ఆమోదించే విషయంలో అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సీట్ల ప్రతిపాదన పూర్తి కాకముందే ఇలా ఒకేసారి ఇన్ని ప్రతిపాదనల్ని ఆమోదించే విషయంలో విముఖత వ్యక్తం చేశారు. మహారాష్ట్ర ఆర్థికమంత్రిగా అజిత్ పవార్ ఉన్నారు.

## నోబెల్ శాంతి బహుమతి విజేత ప్రకటన..



మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈసారి నోబెల్ శాంతి బహుమతి ఎవరికి దక్కుతుందనే దానిపైనే అందరి దృష్టి నెలకొంది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఘర్షణల మధ్య నోబెల్ శాంతి బహుమతి విజేతను ప్రకటించారు. జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంకియో సంస్థ నోబెల్ శాంతి బహుమతిని అందుకుంది. ఈ జపనీస్ సంస్థ 'అణ్వాయుధాలు లేని ప్రపంచం'ని సమర్థిస్తుంది. వాస్తవానికి.. ఈ జపాన్ సంస్థ నిహాన్ హిడాంకియో రెండవ ప్రపంచ యుద్ధంలో జరిగిన అణు బాంబు దాడుల బాధితుల కోసం పనిచేస్తోంది. అలాగే.. ఈ సంస్థ ప్రపంచం మొత్తం అణ్వాయుధాల నుంచి పూర్తిగా విముక్తి పొందేలా కృషి చేస్తుంది. ఇజ్రాయెల్-హిజ్బుల్లా యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య ఈ సంస్థకు 2024 నోబెల్ శాంతి బహుమతి లభించడానికి కారణం ఇదే. ఈ సంస్థ హిరోషిమా, నాగసాకి అణు బాంబు దాడుల బాధితులకు ప్రాతినిధ్యం వహిస్తుంది. తమ అవార్డుతో హిరోషిమా, నాగసాకి అణుబాంబు బాధితులను గౌరవిస్తున్నట్లు నార్వేయన్ నోబెల్ కమిటీ తన ప్రకటనలో తెలిపింది. నోబెల్ కమిటీ ప్రకారం.. అణు రహిత ప్రపంచాన్ని సమర్థించడంలో, అణుయుద్ధం యొక్క భయానక పరిస్థితులపై ఈ సంస్థ చేసిన కృషికి నోబెల్ శాంతి బహుమతిని నార్వేజియన్ నోబెల్ కమిటీ నిహాన్ హిడాంకియోకు అందించింది. 1956లో ఏర్పడిన నిహాన్ హిడాంకియో జపాన్‌లో అణు బాంబు దాడుల నుంచి బయటపడినవారిలో అతిపెద్ద, అత్యంత ప్రభావవంతమైన సంస్థ. అణ్వాయుధాల వినాశకరమైన మానవతా పరిణామాల గురించి ప్రపంచవ్యాప్త అవగాహన పెంచడం దీని లక్ష్యం. అణ్వాయుధాలకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్త వ్యతిరేకతను సృష్టించడానికి, కొనసాగించడానికి నిహాన్ హిదండక్యో చేసిన తిరుగులేని ప్రయత్నాలకు నోబెల్ కమిటీ ప్రశంసించింది. జపాన్‌లో అణు బాంబు దాడులు జరిగి దాదాపు 80 ఏళ్లు గడిచినా అణ్వాయుధాలు ప్రపంచానికి ముప్పుగా మిగిలాయి. ఈ అవార్డు ప్రపంచ శాంతికి పెరుగుతున్న ముప్పులను గుర్తుచేస్తుంది. అణ్వాయుధాలను ఆధునీకీకరిస్తున్నట్లు కమిటీ తెలిపింది. ఇదిలా ఉండగా.. నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి ఇస్తున్నారు. ఇప్పటి వరకు 104 సార్లు ఆ పురస్కారాన్ని అందించారు. వ్యక్తులతో పాటు సంస్థలకు కూడా నోబెల్ శాంతి పురస్కారాన్ని ప్రకటించారు. గత ఏడాది మహిళల హక్కులు, ప్రజాస్వామ్యం గురించి పోరాడిన ఇరాన్ సామాజిక కార్యకర్త నర్గెస్ మొహమ్మదీకి అవార్డును ఇచ్చారు.

## తెలుగు రాష్ట్ర ప్రజలకు వైసీపీ అధినేత విజయ దశమి శుభాకాంక్షలు..





**అమరావతి,:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ వైఎస్ జగన్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని జగన్ అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనక దుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వైయస్ జగన్ ఆకాంక్షించారు. మరోవైపు.. రాష్ట్రంలో దసర ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. దుర్గాదేవీ శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భక్తులు దుర్గామాత మాలను ధరించి నిష్టగా పూజలు చేస్తున్నారు. అంతేకాకుండా.. రేపు దసరా పురస్కరించుకుని ఇళ్లలో కూడా మహిళలు పూజల్లో పాల్గొంటున్నారు.

## రుణమాఫీ చేస్తాం కానీ అంతవరకు మాత్రమే..



**హైదరాబాద్, :** రైతులు పంటలకోసం తీసుకున్న రుణాలు మాత్రమే మాఫీ అవుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రెండు లక్షలకు పైన రుణం తీసుకున్న రైతులు కూడా ప్రభుత్వం మాఫీ చేస్తుంది కానీ.. పైన రుణం రైతులు చెల్లించాలన్నారు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు బ్యాంకులలో సమస్యలు ఉన్నాయన్నారు. రుణమాఫీ విషయంలో ప్రతిపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతులు పంటలకోసం తీసుకున్న రుణాలు మాత్రమే మాఫీ అవుతాయన్నారు. గ్రామాలలో ఉన్న బీఆర్ఎస్ వాళ్లకు ఎంత రుణం మాఫీ అయిందో లెక్కలు తీయాలని ఆగ్రహం వ్యక్తం చేశాఉ. వచ్చే సంవత్సరం జూన్ నెల వరకు అన్ని హంగులతో పాఠశాలను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 సమీకృత గురుకుల పాఠశాలాలకు శంకుస్థాపన చేయడం సంతోషకరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాఠశాలలో వాడే కరెంటు బిల్లు ప్రభుత్వమే భరిస్తుందని చెప్పామన్నారు. గత ప్రభుత్వంలో నిరుద్యోగులను పాలకులు మోసం చేశారని మండిపడ్డారు. నోటిఫికేషన్ వేసిన వెంటనే వాళ్లకు సంబంధించిన వ్యక్తులు కోర్టులలో కేసులు వేసి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. కేసీఆర్ బిడ్డ కవితకు అతని బంధువు వినోద్ రావుకు మాత్రం ఉద్యోగాలు పోయాక వెంటనే వారికి ఎమ్మెల్సీ ఇచ్చి ఉద్యోగాలు నియమిస్తారన్నారు. గ్రామాలలో మళ్ళీ ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం కలిగేలా చేస్తామని తెలిపారు. దేశంలో ప్రజలకు ఉపయోగపడే విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకునేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు.

# అభివృద్ధి బాటలో ప్రభుత్వం!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం వంద రోజుల పాలనను ఇటీవలే పూర్తి చేసుకుంది. అగాథంలో కూరుకుపోయిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే, గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన వ్యవస్థలను పటిష్టం చేస్తూ ప్రజలకు వీలైనంతగా మేలు చేస్తూ జనరంజక ప్రజా పాలన ఇచ్చామని అధికార పక్షం సంతృప్తి వ్యక్తం చేస్తోంది. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ వంద రోజుల్లో నెరవేర్చాలంటే ఏ ప్రభుత్వానికైనా అల్లావుద్దీన్ అద్భుత దీపం కావాలి. రూ.10 లక్షల కోట్లు అప్పులు, లక్ష కోట్లు బకాయిలు వారసత్వంగా సంక్రమించిన క్లిష్ట పరిస్థితిలో అధికారం చేపట్టిన చంద్రబాబు నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చే విధంగా డీఎస్సీ నోటిఫికేషన్, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, సామాజిక పెన్షన్లను రూ.4000 లకు పెంచడం, నైపుణ్య గణన, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపై మొదటి ఐదు సంతకాలు చేయడం ద్వారా అన్ని వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి సమాన ప్రాధాన్యత ఇచ్చారు. నిజానికి ఏ ప్రభుత్వ పని తీరును కూడా మొదటి వంద రోజుల్లో బేరీజు వేయడం సబబు కాదు. ఎందుకంటే మంత్రివర్గ కూర్పు, అధికారుల ఎంపిక, ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడం, పాలనలో ప్రాధాన్యతలను గుర్తించడం, నామినేటెడ్ పదవులను భర్తీ చేయడానికే మూడు నెలలు చాలవు. తన పాలన చరమాంకంలో మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న మాట తప్పడమే కాక తనకు ముందు టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగ భృతిని ఆపేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది. మరోవైపున ఎన్డీయే ప్రభుత్వం జారీచేసిన డీఎస్సీ నోటిఫికేషన్, పైలట్ ప్రాజెక్టుగా నైపుణ్య గణనను మంగళగిరి నియోజకవర్గంలో ప్రారంభించడం, పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టే విధంగా ఆకర్షించడం ద్వారా నిరుద్యోగ యువతకు భరోసా కల్పించేందుకు చేస్తున్న కృషిని విమర్శించడం హాస్యాస్పదం.

### ఆ నైతిక హక్కు వైసీపీకి ఉందా?

సామాజిక పెన్షన్ల విషయానికి వస్తే వైకాపా హయాంలో విడతల వారీగా పెంచి నాలుగున్నరేళ్లకు పెన్షన్ రూ.3000 చేసి 63 లక్షల మందికి ఇస్తే, ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం 2024 ఏప్రిల్‌లో హామీ ఇచ్చిన నాటి నుండే వర్తించే విధంగా ఒకేసారి ఒక్కొక్కరికి రూ.7000 (పెంచిన పెన్షన్ 4000,బకాయిలు 3000) మొత్తం రూ.4800 కోట్లు 65.18 లక్షల మంది పేదవారికి పంపిణీ చేయడం ఎలా మోసం అవుతుంది. రైతులకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం విషయంలో త్వరలో నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి అంటున్నారు. ఇక పంటల బీమా విషయానికి వస్తే విపత్తులతో నష్టపోయే రైతులకు ఉదారంగా సాయం చేయడం మాని, పంట నష్ట పరిహారాన్ని తగ్గించి ఇచ్చే కప్ అండ్ క్యాప్ (80-110) బీమా విధానాన్ని (ఇందులో రూ.100 ప్రీమియం కడితే పంట నష్టానికి రూ.110 మించి పరిహారం ఇవ్వరు) ఎంచుకుని రైతాంగాన్ని దారుణంగా వంచించిన గత వైకాపా ప్రభుత్వ పెద్దలకు ఇప్పుడు పంటల బీమా విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు ఉందా?

### ఆర్థికస్థితిని బాగుపర్చడమే లక్ష్యంగా..

వైసీపీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రైతులకు పెట్టిన బకాయిలు రూ.1674.47 కోట్లు, ఆరోగ్యశ్రీకి పెట్టిన బకాయిలు రూ.1600 కోట్లలో ఇప్పటి వరకు రూ.700 కోట్లు, నీరు-చెట్టు బకాయిలు రూ.256 కోట్లు, రాజధాని కౌలు రైతుల బకాయిలు రూ.400 కోట్లు, పేదల గృహ నిర్మాణ బకాయిలు రూ.50 కోట్లు ఎన్డీయే ప్రభుత్వం చెల్లించింది. ఇంటింటికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం దీపావళి నుండి అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల ఆకలి బాధ తీర్చుతున్నారు. విద్యుత్ చార్జీలు పెంచమన్న హామీకి కట్టుబడ్డారు, ఉచిత ఇసుక విధానాన్ని పునరుద్ధరించారు. గ్రామ పంచాయతీలకు రూ.1452 కోట్లు నిధులు జమ చేయడంతో పాటు ఆగస్టు 23న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించారు. పోలవరం, అమరావతి నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిధులు సాధించారు. జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని స్థితి నుండి ప్రభుత్వ ఉద్యోగులు నెలలో మొదటి తేదీనే జీతాలు అందుకుంటున్నారు.

### అదనపు సాయం అందించారు..

ఇటీవల వరదల వల్ల నష్టపోయిన వారికి రూ.602 కోట్ల నిధులతో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ గైడెలైన్స్ ప్రకారం ఇవ్వాల్సిన దానికంటే అదనంగా ప్రభుత్వం సాయం చేసింది. తన పాలనానుభవం, పట్టుదల, కృషితో చంద్రబాబు నాయుడు క్రమంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడానికి నిరంతరం శ్రమిస్తున్నారనేది జగమెరిగిన సత్యం. జగన్మోహన్ రెడ్డి పాలనలో భ్రష్టుపట్టిన అధికార వ్యవస్థను సంస్కరించి, దిగజారిన శాంతిభద్రతలను పునరుద్ధరించి, రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తి స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని .. అదే సమయంలో తప్పు చేసిన అధికారులను చట్టం ముందు నిలబెడతామని అధికార పక్షం స్పష్టం చేస్తోంది.

### మారిన చంద్రబాబు.., సరికొత్త విజన్

చంద్రబాబు .. ఆయనంతే ..మారడు అనే వారికి ఇటీవల ఒక్కసారిగా ఇరవైకి పైగా నామినేటెడ్ పదవులు భర్తీ చేయడం, మిగిలిన వాటిని కూడా త్వరలో భర్తీ చేయడానికి నిర్ణయించడం విస్మయం కలిగించింది. గత ప్రభుత్వం నుండి వారసత్వంగా సంక్రమించిన ఎన్నో సవాళ్లను దీటుగా ఎదుర్కొంటూ, అనుకోని విపత్తుల్ని సమర్థంగా అధిగమిస్తూ, రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు దూసుకెళ్తున్నారు. వరద కష్టాల్లోంచి ప్రజలను బయట పడేయడంలో చంద్రబాబు చూపిన విజన్, పాలన విపత్తు నిర్వహణలో భావితరాలకో పాఠం. వంద రోజుల్లోనే సకారాత్మకమైన తన మార్కు పాలన చూపిన నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశిద్దాం.

# ఇది చరిత్ర జ్ఞాపకమేనా?



ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రమాదపుటంచుల్లో ఉన్నది. గతమంతా ఘనం..వర్తమానం అస్తవ్యస్తం.. భవిష్యత్ అంధకారం అనే పరిస్థితి సమీపంలోనే కనిపిస్తోంది. తెలంగాణ ఉద్యమానికి చుక్కానిగా నిలిచిన ఉస్మానియా పాలకుల కుట్రలకు బలైపోతోందన్న భయం విద్యార్థులుగా మమ్మల్ని వెంటాడుతోంది.. వెన్నాడుతోంది. ఉస్మానియాను ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ తరహాలో తీర్చిదిద్దుతామన్న గత పాలకుల ప్రకటనలు నీటి మీది రాతలుగానే మిగిలిపోయాయి. దీంతో ఘనచరిత్ర కలిగిన ఉస్మానియా చరిత్ర జ్ఞాపకంగానే మిగిలిపోనుందా అన్నది ప్రశ్న. ఉస్మానియా, ఎంతోమందికి ఉన్నత చదువులు అందించిన విద్యాలయమే కాదు.. మరెంతోమందికి జీవితాలను ప్రసాదించిన తల్లి కూడా. జీవితం శకలుశకలలుగా రాలిపడుతున్నపుడు జీవితం మీద గట్టిగా నిలబడటం ఎలాగో నేర్పిన, నేర్పుతున్న పోరు పాఠశాల. సామాజిక చైతన్యాన్ని అందిస్తున్న ప్రవాహం. అనేక రాజకీయ, సామాజిక, ఆర్థిక విషయాలను విశ్లేషించి తెలంగాణనే కాదు.. దేశం దృష్టిని సైతం ఆకర్షించగలిగిన ఉస్మానియా ఎందుకు కొంతకాలంగా పాలకుల నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురి అవుతున్నది? మొత్తంమీద ఉస్మానియాను బలిపీఠంపై కూర్చోబెడుతున్నారా?

### ఇది కుట్ర కాదా..?

ఉస్మానియా వర్సిటీలో వేళ్ల మీద లెక్కేసే సంఖ్యలోనే ఆయా డిపార్ట్‌మెంట్లలో రెగ్యులర్ ప్రొఫెసర్లు ఉన్నారు. మిగతా వారంతా పార్ట్ టైం, కాంట్రాక్ట్ వాళ్లు. మరికొద్ది రోజుల్లోనే పలు డిపార్ట్‌మెంట్లలో రెగ్యులర్, పార్ట్ టైం ప్రొఫెసర్లు కూడా లేక మూతబడిపోయే పరిస్థితి రానుంది. ఈ విషయం ప్రభుత్వానికి తెలియదా? అంటే అటువంటిదేమీ లేదు. ప్రస్తుత ఇంచార్జీ వీసీ.. ఐఏఎస్ కాబట్టి ఈ విషయం ప్రభుత్వానికి తప్పనిసరిగా చేరి ఉంటుంది. అందుకు తగ్గట్టుగానే ముఖ్యమంత్రి స్వయంగా ఆగస్టులో 15 రోజుల్లోనే వర్సిటీలో కొత్త రిక్రూట్‌మెంట్ అన్నారు.. వీసీల నియామకం అన్నారు. కానీ తాత్కాలికంగా ఇంచార్జీ వీసీలను నియమించి సరిపెట్టుకున్నారు. రెండు నెలలు కావస్తున్నా ఇంకా దీనిపై చెప్పుకోదగ్గ ముందడుగు పడకపోవడం విచారకరం.


### మెల్లమెల్లగా వ్యవస్థను నిస్తేజం చేసి..

పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలు బడి మెట్లు ఎక్కకముందు ధనవంతుల పిల్లలు సర్కార్ బడిలో ఓనమాలు నేర్చారు. పేద పిల్లలు సర్కార్ బడి మెట్లు ఎక్కగానే వాళ్ల ప్రైవేట్ విద్యను అందుకున్నారు. తీరా అణగారిన పిల్లలు ప్రైవేట్ విద్యను అందుకోగానే వాళ్లు కార్పొరేట్ విద్య వైపు పరుగులు తీశారు. మేము కార్పొరేట్ వైపు కదలగానే.. వాళ్లు విదేశీ విద్య వైపు మళ్లారు. అందుకే పేద పిల్లలు చదువుతున్న ప్రభుత్వ వర్సిటీలను శిథిలాలుగా మార్చే పనిలో ప్రభుత్వాలు ఉన్నట్టు ఈ మొత్తం పరిణామాలను గమనిస్తే స్పష్టం అవుతోంది. గత పదేళ్లుగా ఉస్మానియా నిస్సారంగా మారి ఉసురుమంటుంటే పాలకులు పట్టించుకోవడం లేదంటే కారణం ఏమిటి? ప్రొఫెసర్లు లేక ఓయూ విద్యావ్యవస్థ గాడి తప్పిందనే సంకేతాలను విస్తృతంగా పంపి..విద్యార్థుల శాతాన్ని గణనీయంగా తగ్గించి, న్యాక్ ర్యాంక్ పడిపోయేలా చేసి..విద్యా ప్రమాణాలను దిగజార్చి ఓయూను జ్ఞాపకం చేయాలనే కుట్రపూరిత ఆలోచనను కొట్టిపారేయలేం.

### విద్యార్థి సంఘాలు మేల్కొవాలి..!

ఉస్మానియాకు పేదల పిల్లలే వస్తున్నారు. అందుకే ఈ ప్రఖ్యాతి చెందిన విద్యాలయంపై పాలకుల కుట్ర కొనసాగుతోంది. ఈ కుట్రలకు చరమగీతం పాడకపోతే..రేపు పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన భవిష్యత్ తరాలు వర్సిటీ విద్యను కూడా అందుకోవడం కష్టమే. ప్రైవేట్ స్కూల్ ఎడ్యుకేషన్‌లో చేరడమే భారంగా ఉంది. ఇక ప్రైవేట్ వర్సిటీ చదువులంటారా? అది పేదలకు మరింత భారంగా మారుతుంది. ఉన్నత చదువులు అందని ద్రాక్షగానే మిగిలిపోతాయనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. అందుకే విద్యార్థులు..విద్యార్థి సంఘాలు మేల్కొవాలి. లేదంటే పాలకుల కుట్రలకు ఉస్మానియా బలవ్వడం ఖాయం. కానీ, అది జరుగుతుందా? గతంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులు వర్సిటీపై కన్నేసి త్రీ స్టార్ హోటల్ చేద్దామని అనుకుంటే తిరగబడిన ఉస్మానియా.. మరోసారి తన సహజ స్వభావాన్ని అందుకోవాలి. నాకెందుకు అనుకుంటే నష్టపోయేది మనమేనని గుర్తించాలి. లేదంటే మన చదువుల తల్లి..చరిత్ర గర్భంలో ఓ జ్ఞాపకంగా మిగిలే ప్రమాదం ఉంది..ఆలోచించండి.

# ఉపాధిని సృష్టించిన ఉద్యోగి



తరాలకు స్ఫూర్తినిచ్చిన పారిశ్రామికవేత్త రతన్ టాటా, ఈ పేరు తెలియని భారతీయుడు ఉండడు. ఉప్పు నుండి ఉక్కు వరకు.. టీ నుండి ట్రక్స్ వరకు ఇలా ప్రతి దానిలో టాటా పేరు వినబడుతుంది. 23 లక్షల కోట్ల రూపాయల విలువతో, సుమారుగా 8 లక్షల మంది ఉద్యోగులతో మన దేశంలోనే అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యంగా టాటా కంపెనీ మొదటి స్థానంలో నిలిచింది. ఇంత పెద్ద కంపెనీని విజయవంతంగా నడిపించిన వ్యక్తి రతన్ టాటా. ఎంత ఎత్తుకి ఎదిగినా ఒదిగి ఉండే నైజంతో, వేల కోట్ల సంపద ఉన్నా కూడా సాధారణ జీవితం గడిపే అసామాన్యుడు రతన్ టాటా. టాటా అంటే నమ్మకం, టాటా అంటే నిజాయితీ. టాటా అంటే నిలువెత్తు భారతం. టాటా కంపెనీ మొదట ఒక టెక్స్‌టైల్ మిల్‌గా ప్రారంభమైయింది. జంషెట్జి టాటా అనే ఆయన దీనిని స్థాపించారు. అలా 1868లో మొదలైన ఈ కంపెనీ తరతరాలుగా చేతులు మారుతూ వచ్చింది.

### ఎక్కడ అవమానం పొందాడో అక్కడే...

రతన్ టాటా, ప్రయాణంలో ఎన్నో అవరోధాలను అవమానాలు ఎదుర్కొన్నాడు. దానికి ఒక ఉదాహరణగా చూస్తే. 1998లో రతన్ టాటా .. టాటా ఇండికా కార్లను ప్రవేశపెట్టారు. ఆ కార్లు మొదటి సంవత్సరం ఫెయిల్ అయ్యాయి. దాంతో అందరూ టాటా ఇండికాను అమ్మేయాలని సలహా ఇచ్చారు. దానికి టాటా కూడా ఒప్పుకుని .. ఇండికా కార్ల వ్యాపారాన్ని అమ్మకం కోసం అమెరికాలోని ఫోర్డ్ కంపెనీకి టాటా, ఆయన టీం వెళ్లారు. అయితే ఆ మీటింగ్‌లో ఫోర్డ్ కంపెనీ చైర్మన్, రతన్ టాటాతో మీకు కార్లు ఎలా తయారు చెయ్యాలో తెలియనప్పుడు కార్ల బిజినెస్ ఎందుకు స్టార్ట్ చేశారు అని టాటాను, టీంను అవమానపరిచారు. దాంతో టాటా ఆ ఒప్పందం గురించి చర్చించకుండానే తిరిగి ముంబైకి వచ్చేసారు. కొన్ని సంవత్సరాల తరువాత టాటా ఇండికా నష్టాల నుండి లాభాల బాట పట్టింది. అదే సమయంలో ఫోర్డ్ కంపెనీకి చెందిన లగ్జరీ కార్లు జాగ్వార్ ల్యాండ్ రోవర్ కంపెనీలు భారీగా నష్టాల్లోకి వెళ్లిపోయాయి. ఆ సమయంలో రతన్ టాటా ఫోర్డ్ కంపెనీకి, జాగ్వార్ ల్యాండ్ రోవర్ రెండు కంపెనీలను తాను కొంటానని ఆఫర్ చేశారు. ఈసారి ఫోర్డ్ కంపెనీకి చెందిన టీం అమెరికా నుండి ముంబైకి చేరుకొని టాటాను కలుసుకుంది. అలా నష్టాల్లో ఉన్న జాగ్వర్ లాండ్ రోవర్‌లను 9,300 కోట్ల రూపాయలకు స్వాధీనం చేసుకుని ఆ రెండింటినీ మళ్లీ లాభాల బాట పట్టించారు. ఈ విధంగా ఎవరైతే తనను అవమానించి తక్కువగా చూసారో వాళ్లనే తన దగ్గరికి వచ్చేలా చేసుకున్నారు రతన్ టాటా.

### ప్రపంచ సంపన్నుడు కాదు కానీ...

మరి ఇంత పెద్ద కంపెనీని నడుపుతున్నప్పటికీ రతన్ టాటా భారతదేశంలో గానీ ప్రపంచ ధనవంతుల జాబితాలో గానీ ఏనాడూ కనిపించలేదు. ఎందుకంటే టాటా కంపెనీకి వచ్చే లాభాలలో 66% శాతం టాటా ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలకే వెళ్లిపోతుంది. ఒకవేళ ఈ ఆస్తి అంతా సేవా సంస్థలకి కాకుండా రతన్ టాటాకి చెందినట్లయితే ప్రపంచ ధనవంతుల జాబితాలో మొదటి ముగ్గురిలో రతన్ టాటా తప్పకుండా ఉండేవారు, సాధారణంగా వ్యాపారం అంటే లాభాలు, విస్తరణ, వారసత్వం ఇలా ఉంటుంది. కానీ టాటా అలా కాదు. టాటా గ్రూప్ ఎప్పుడు కూడా తన కుటుంబం కోసమో, వ్యక్తిగత ఆస్తులను కూడపెట్టడం కోసమో వ్యాపారం చెయ్యలేదు. కంపెనీకి వచ్చిన లాభాలలో 66% సమాజ సేవ కోసం ఖర్చు చేసే ఏకైక కంపెనీ ప్రపంచం మొత్తంలో టాటా గ్రూప్ ఒక్కటే.

### యువ శక్తిపై నమ్మకముంచి...

రతన్ టాటాకు యువత మీద, వాళ్ల శక్తి మీద మంచి నమ్మకం ఉంది. అందుకే స్నాప్‌డీల్, పేటీయం కార్దెకో, బ్లూస్టోన్, ఓలా, షియోమి, ఇలా 39కి పైగా స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టి ప్రోత్సహించారు. అలాగే టాటా ట్రస్ట్, దేశంలోని మారుమూల ప్రాంతాలలోని పేద ప్రజలకు విద్య, ఉద్యోగం, ఆరోగ్యాన్ని అందించే దిశగా కృషి చేస్తుంది. ఇప్పటికి మన దేశంతో పాటుగా విదేశాలలో చదువుకుంటున్న ఎన్నో వేల మంది భారతీయ విద్యార్థులకు టాటా ట్రస్ట్ ద్వారా స్కాలర్‌షిప్‌లు అందుతున్నాయి. అలాగే తాజ్ హోటల్‌లో ఉగ్రవాదుల దాడిలో గాయపడిన చనిపోయిన కుటుంబాలకు రతన్ టాటా ప్రత్యేకంగా సేవలందించారు. బిజినెస్ టైకూన్‌గా పేరు తెచ్చుకున్న రతన్ టాటాను.. 2000లోనే పద్మ భూషణ్ వరించింది. 2008లో దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మ విభూషణ్‌తో అప్పటి కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ, ఒహియో స్టేట్ యూనివర్శిటీ, ఐఐటీ బాంబే, ఐఐటీ మద్రాస్ ఐఐటి ఖరగ్‌పూర్‌తో సహా పలు ప్రతిష్టాత్మక సంస్థల నుంచి గౌరవ డాక్టరేట్‌లను కూడా రతన్ టాటా అందుకున్నారు. బుధవారం రాత్రి భారతదేశపు మెరిసే నక్షత్రం వెలిసిపోయింది. రతన్ టాటా ఆస్తులకు వారసులు ఎవరో తెలియదు కానీ ఆయన ఆశయాలకు వారసులుగా ఉండడానికి సిద్ధమవుదాం.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296